# నవభూమి హైదరాబాద్

08 ఆగస్టు,2025 శుక్రవారం |పేజీలు:10

www.epaper.navabhoomi.in


# బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోంది

## ❑ రేవంత్ రెడ్డి





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 7:** తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలుపాలని డిమాండ్ చేస్తూ.. కాంగ్రెస్ నేతలు అందరూ ఢిల్లీ వెళ్లీన సంగతి తెలిసిందే. నిన్న జంతర్ మంతర్ వద్ద మహాధర్నా నిర్వహించారు. అయితే నిన్న మీడియాతో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి బీజేపీ బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుందని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి మరోసారి గురువారం మీడియాతో మాట్లాడారు.

**బీజేపీ అడ్డుకుంటుంది..**

రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా మోదీ, అమిత్‌షా అడ్డుకున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దక్కకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎప్పుడూ అన్యాయం చేస్తూనే ఉందని విమర్శించారు. రిజర్వేషన్లపై బీజేపీ నేతలు వితండవాదం చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ శిఖండి పాత్ర పోషిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి ధర్నాలో బీఆర్ఎస్ ఎందుకు పాల్గొనలేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.ధర్నాలో పాల్గొనకపోగా అవహేళన చేసి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు

**కులగణన వివరణ..**

కులగణనలో సంపూర్ణ వివరాలు సేకరించామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేయాలన్నదే తమ లక్ష్యమని చెప్పుకొచ్చారు. బీసీ జనాభా లెక్కలు తెలుసుకునేందుకే కులగణన చేసినట్లు తెలిపారు. ఆ తరువాతే.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించామన్నారు. రాహుల్ గాంధీ హామీ మేరకు బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతున్నామని స్పష్టం చేశారు. బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో..42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రెండు బిల్లులు తీసుకొచ్చామని పేర్కొన్నారు. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని చట్టం చేసిందని, చేసిన చట్టాన్ని అధిగమించేందుకే ఆర్డినెన్స్ తీసుకొచ్చినట్లు చెప్పారు. 4 నెలలు గడుస్తున్నా బిల్లులను రాష్ట్రపతి ఆమోదించలేదని అసహనం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం క్షేత్రస్థాయిలో అన్ని ప్రయత్నాలు చేసినట్లు తెలిపారు. శాసనసభలో ఏకగ్రీవ ఆమోదంతోనే చట్టాలను ఢిల్లీకి పంపామని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై జాతీయ స్థాయిలో పోరాడాలనే ఢిల్లీకి వచ్చామని రేవంత్ వెల్లడించారు

**మద్దతుకు ధన్యవాదాలు ..**

నిన్నటి ధర్నాకు 100 మందికిపైగా ఎంపీలు మద్దతు ప్రకటించారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అలాగే.. ధర్నాకు మద్దతు తెలిపిన డీఎంకే, ఎన్సీపీ ఎస్పీ ఇతర పార్టీల నేతలకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. కులగణన మోడల్‌ను రాహుల్, ఖర్గే ప్రశంసించారని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ జంతర్ మంతర్ నిరసన కార్యక్రమంలో కులాలకు అతీతంగా పాల్గొన్నారని తెలిపారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా తమ నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని అమలు చేస్తున్నట్లు రేవంత్ చెప్పుకొచ్చారు.

**కిషన్ రెడ్డికి కౌంటర్..**

ధర్నాకు రాహుల్, ఖర్గే రాకపోవడంపై గల్లీ లీడర్లలా కిషన్‌రెడ్డి మాట్లాడటం సరికాదన్నారు. కులగణన సర్వేపై కిషన్‌రెడ్డికి ప్రెజెంటేషన్ ఇస్తామని తెలిపారు. కిషన్‌రెడ్డి డేట్, టైమ్, ప్లేస్ ఫిక్స్ చేస్తే.. కిషన్‌రెడ్డి అనుమానాలను అధికారులు నివృత్తి చేస్తారని సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు.

**రాష్ట్రానికి అమిటీ యూనివర్సిటీ రాక.. ఒప్పందం చేసుకున్న సీఎం రేవంత్**

తెలంగాణ విద్యారంగం అభివృద్ధికి తమ వంతుగా సేవలు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అమిటీ యూనివర్సిటీ ఛాన్సలర్ అతుల్ చౌహాన్ తెలిపారు. ఢిల్లీలోని సీఎం అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అమిటీ యూనివర్సిటీ ఛాన్సలర్ అతుల్ చౌహాన్ కలిశారు.

తెలంగాణలో తమ యూనివర్సిటీ ఏర్పాటుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదముద్ర వేసినందుకు అతుల్ చౌహాన్ సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీతో తాము ఒప్పందం చేసుకుంటామని... స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల్లో భాగస్వాములవుతామని చౌహాన్ సీఎంకు తెలియజేశారు. మెరుగైన వసతులు, నాణ్యమైన విద్యా బోధనతో ఇప్పటికే అమిటీకి మంచి పేరు ఉందన్నారు. తెలంగాణలో మరింతగా రాణించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అయితే తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడంతో విద్యాసంస్థలపై పర్యవేక్షణ కరువైందని ప్రతిపక్షలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో విద్యా వ్యవస్థను మెరుగుపరచడం కోసం సీఎం రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని తీసుకరావడం కీలక పరిణామంగా చెప్పుకోవచ్చు.

**హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

రానున్న రెండు రోజులు వర్షాలు ఉంటాయనే సమాచారం ఉన్నందున కలెక్టర్లు జిల్లాల్లోని అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎం ఆదేశించారు.హైదరాబాద్ లో పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి వరకు భారీ వర్ష సూచన ఉన్నందున అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి అదేశించారు. జీహెచ్ఎంసీతో పాటు పోలీస్, ట్రాఫిక్, హైడ్రా విభాగాల అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితి ని సమీక్షించాలని అదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో తగిన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ సిటీ లో ప్రజలు అత్యవసరమైతే తప్ప తమ ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా, విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొనేందుకు, ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.


ఫాక్స్ సాగర్‌ని మింగేసిన మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి కుటుంబం: ఆకుల సతీష్ టీమ్ 6


## ప్రాజెక్ట్స్ పనుల పురోగతిపై

# టాస్క్ ఫోర్స్ కమిటీ

### ❑ విద్యుత్ లైన్ షిఫ్టింగ్,వాటర్ యుటిలిటీ క్లియరెన్స్,ఫారెస్ట్ క్లియరెన్స్ సంబంధిత అంశాలపై అధికారులు తక్షణం స్పందించాలి

### ❑ సమీక్షలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు7 :**విద్యుత్ లైన్ షిఫ్టింగ్,వాటర్ యుటిలిటీ క్లియరెన్స్,ఫారెస్ట్ క్లియరెన్స్ సంబంధిత అంశాలపై అధికారులు తక్షణం స్పందించాలి ఇక నుండి రెగ్యులర్ గా భేటి అవుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేద్దాం అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పనిచేస్తేనే టాస్క్ ఫోర్స్ బాగా పని చేసినట్టు ఇవాళ చర్చించిన అంశాలు త్వరగా పూర్తి అయ్యేలా నిబద్ధతతో పనిచేయాలని కోరుతున్న రీజినల్ రింగ్ రోడ్డు తెలంగాణ కు మణిహారం..రెండు మూడు నెలల్లో పనులు ప్రారంభించాలానే చిత్తశుద్ధి తో ఉన్నాం ఉత్తర భాగం భూసేకరణ దాదాపు పూర్తి అయింది..6లేన్ గా అప్గ్రేడ్ చేయడం వల్ల పనులు ఆలస్యం అయ్యాయి రాజకీయాలు కాదు రాష్ట్రాభివృద్దే మాకు ముఖ్యం..త్వరలో ప్రధాని మోడీని కలుస్తాం..– సమీక్షలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి చైర్మన్ గా టాస్క్ ఫోర్స్ కమిటీ మొదటి సమావేశం రాష్ట్రంలో మంచి రోడ్ నెట్వర్క్ ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి సూచనల మేరకు ప్రాజెక్ట్స్ పనులు వేగంగా పూర్తి చేసేందుకు టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసుకున్నామని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. సరైన ప్రణాళికలతో వెళ్లేందుకు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయి పనుల పురోగతినీ పర్యవేక్షించేందుకు ఈ టాస్క్ ఫోర్స్ కమిటీ పనిచేస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఆర్ అండ్ బి శాఖ మంత్రి చైర్మన్ గా,ఆర్ అండ్ బి స్పెషల్ సిఎస్,సీసీఎల్ఏ కమిషనర్,విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ,ఇరిగేషన్, పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్మెంట్, మైన్స్,జియాలజి, పిసిసిఎఫ్,రీజినల్ ఆఫీసర్స్,ఆర్ అండ్ బి ఎన్ హెచ్ చీఫ్ ఇంజనీర్ సభ్యులుగా ఈ టాస్క్ ఫోర్స్ కమిటీ పనిచేయనుంది.

## ❑ ఖాజాగూడలో ఎక్సైజ్ డీటీఎఫ్ దాడులు

## ❑ ఇద్దరు అరెస్ట్: 66 గ్రాముల హెరాయిన్ స్వాధీనం



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 7:** మాదకద్రవ్యాల రవాణాపై ఎక్సైజ్ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతంలోని ఖాజాగూడలో ఎక్సైజ్ జిల్లా టాస్క్ ఫోర్స్ (డిటిఎఫ్) బృందం దాడులు చేసింది. ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి 66 గ్రాముల హెరాయిన్ (బ్రౌన్ షుగర్), రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కమిషనర్ దశరథ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణప్రియ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ఎఈఎస్) శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ నిర్వహించారు. శేరిలింగంపల్లి ఎక్సైజ్, ప్రొహిబిషన్ స్టేషన్ పరిధిలోని ఖాజాగూడ ప్రాంతంలో హెరాయిన్ ను అక్రమంగా నిల్వ ఉంచి విక్రయిస్తున్నారన్న సమాచారంతో టాస్క్ ఫోర్స్ బృందం నిఘా పెట్టింది. బుధవారం రూట్ వాచ్ నిర్వహించి ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారించగా వారి వద్ద డ్రగ్స్ ఉన్నట్లు గుర్తించారు. ఖాజాగూడలోని ఎస్ఏఎస్ లేబర్ కాలనీలో నివాసం ఉంటున్న పశ్చిమ బెంగాల్ లోని మాల్దా జిల్లాకు చెందిన ఎండి నూర్ అక్తర్ (28), ఎండి అజాత్ మోమిన్ (32) లను అరెస్టు చేశారు. ఈ దాడుల్లో డిటిఎఫ్ సీఐ బి.ప్రవీణ్ కుమార్, ఎస్ఐ జి.శ్రీకాంత్ రెడ్డి, కానిస్టేబుళ్లు గణేష్, మల్లేష్, నెహ్రూ, సాయి శంకర్ పాల్గొన్నారు. అదుపులోకి తీసుకున్న నిందితులను, స్వాధీనం చేసుకున్న హెరాయిన్, మొబైల్ ఫోన్లను పంచనామా నిర్వహించి తదుపరి విచారణ నిమిత్తం శేరిలింగంపల్లి ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారులకు అప్పగించారు. ఇన్స్పెక్టర్ బి.లక్ష్మణ్ గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మున్నూరు కాపు సంఘం అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందజేస్తా

## తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం బల్లెపు చంద్రశేఖర్ పటేల్



**ఉప్పల్- నవభూమి :** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందజేస్తానని బల్లెపు చంద్రశేఖర్ పటేల్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా బల్లెపు చంద్రశేఖర్ పటేల్ కు గురువారం మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తం చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా బల్లేపు చంద్రశేఖర్ మాట్లాడుతూ. మున్నూరు కాపులు ఆర్థికంగా, సామాజికంగా ఎదగవలసిన అవసరం ఇంకా ఎంతో ఉంది అని, మున్నూరు కాపుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ , మున్నూరు కాపు సంఘానికి, మున్నూరు కాపు కులస్తులకు తన సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని, తనను రాష్ట్ర కార్యవర్గంలో తీసుకున్నందుకు అధ్యక్షుడు సర్దార్ పుట్టం పురుషోత్తం పటేల్ కు బల్లెపు చంద్రశేఖర్ పటేల్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేడిపల్లి మున్నూరు కాపు సంఘం సభ్యులంతా తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియామకమైన బల్లెపు చంద్రశేఖర్ పటేల్ కు ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు

# అల్లం కృష్ణ యాదవ్ భౌతికకాయానికి ఎంపీఆర్ నివాళి



**ఉప్పల్ -నవభూమి-** కాప్రా ఎల్లారెడ్డి గూడకు చెందిన కృష్ణ యాదవ్ అనారోగ్యంతో మృతి చెందారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి, నాగశేషు, ఆకారపు అరుణ్, విఠల్ నాయక్, నాగరాజు, టిల్లు యాదవ్ గురువారం కృష్ణ యాదవ్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు. కృష్ణ యాదవ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు

# చంద్రశేఖర్ మూడో వర్ధంతి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 7-** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో మాల మహానాడు ఉద్యమంలో తన చివరి ఊపిరి వరకు ఉద్యమించిన తమ్ముడు చంద్రశేఖర్ మూడవ వర్ధంతి సందర్భంగా వారికి మాల మహానాడు రాష్ట్ర కమిటీ పక్షాన జోహార్లు అర్పిస్తున్నాము. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక ఉద్యమాలు చేస్తూ రాష్ట్ర స్థాయి నాయకుడిగా పని చేశారు నిరంతరం ప్రజల సమస్యలను పరిష్కరించుటకు ప్రయత్నించేవారు మాల మహానాడు ఎలాంటి కార్యక్రమాలు చేసిన తప్పకుండా తన బాధ్యతలను నిర్వర్తించేవారు వారి మార్గంలో మనమందరం పయనించాలని కోరుచున్నారు మాల మహానాడు. తెలంగాణ రాష్ట్ర కమిటీ తల్లమల్ల హసేన్ రాష్ట్ర అధ్యక్షులు గిడ్ల పరంజ్యోతి రావు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి .ఎడ్ల నాగరాజు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్. రంజిత్ కుమార్ రాష్ట్ర నాయకులు చెన్నకేశవులు జాతీయ నాయకులు. పాశం వెంకటేశ్వర్లు రాష్ట్ర కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

# అల్వాల్‌లోని టీమ్స్ వెయ్యి పడకల ఆసుపత్రి నిర్మాణం పనులను

## పరిశీలించిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి





**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 7 :** అల్వాల్ లోని వేయి పడకల టీమ్స్ ఆసుపత్రి నిర్మాణం పనులను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి గురువారం పరిశీలించారు. గురువారం అల్వాల్ లోని టీమ్స్ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి ఎప్పటి వరకు నిర్మాణం పూర్తవుతుందని ఇంకా ఎంత పని పెండింగ్లో ఉందని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నర్సింగ్ కాలేజ్ ఎక్కడ నిర్మిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. పరిపాలన పరమైన అనుమతులు కొరకు సంబంధిత కార్యదర్శిలతో మాట్లాడుతానని కలెక్టర్ తెలిపారు.

ఆసుపత్రి భవన నిర్మాణం మొత్తము 7 అంతస్తులలో నిర్మాణం జరుగుతుందని డిసెంబర్ 2026 వరకు పూర్తవుతుందని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్కు వివరించారు. అదేవిధంగా ఆసుపత్రి నిర్వహణకు అవసరమైన భారీ వైద్య పరికరాలు అమర్చేందుకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అల్వాల్ ఎమ్మార్వో రాములు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ ఎస్టీల జనాభా ప్రకారం

# ఇందిరమ్మ ఇండ్లను కేటాయించండి

- స్వంత ఇంటితోనే పేదలకు ఆత్మగౌరవం
- ఉద్యోగుల నియమాకలు,ప్రమోషన్‌లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించండి
- డబుల్ బెడ్ రూమ్‌లను పేదలకు పంపిణీ చేయండి
- రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ యండిని ఆదేశించిన
- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య







**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి ,ఆగస్టు 7:** రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ ల జనాభా ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల ను కేటాయించాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ విపి గౌతమ్ ను ఆదేశించారు. గురువారంనాడు హైదరాబాదు లోని రాష్ట్ర గృహ నిర్మాణ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లు,రెండుపడకల గదుల ఇండ్లు,రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు పై రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సమీక్షించారు. కొట్ల రూపాయలతో నిర్మించి అసంపూర్తిగా వున్న డబుల్ బెడ్ రూమ్ లలో కనీస సదుపాయాలు కల్పించి పేదలకు నిర్దిష్ట కాల పరిమితిలో పంపిణి చేయాలని అదేశించారు. జంటనగరాలలో అత్యాచారాలకు గురైన బాధితులకు డబుల్ బెడ్ రూమ్ లను కేటాయించాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని వున్న పూరి గుడిసెలు కూల్చి వేయగా తీరా వారికి ఇండ్లు మంజూరు కాక ఇబ్బందుల పాలవుతున్నారన్నారు.వారికి ఇండ్లను మంజూరు చేయాలన్నారు.ఇండ్లు నిర్మించుకొలేని ఎస్సీ ఎస్టీ పేదలకు ఇంటి నిర్మాణానికి అడ్వాన్స్ చెల్లింపుల పై చర్చించారు.గృహ నిర్మాణ శాఖలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ను పాటించకపోతే ఉపేక్షించేది లేదన్నారు.రోస్టర్ బుక్ ను నిర్వహిస్తున్నారా అని అరా తీశారు.తెలంగాణ లో ప్రజలు ఆకలితో నైన భరిస్తారు కాని ఆత్మగౌరవాన్ని కొల్పోరని స్పష్టం చేశారు.పేదలకు స్వంత ఇంటితో ఆత్మగౌరవం వస్తుందన్నారు.ఇందిరమ్మ ఇండ్లు మంచి పథకమని సమర్ధవంతంగా, సక్రమంగా అమలు చెసి పెదల స్వంత ఇంటి కళను నేరవెర్చాలన్నారు.గృహ నిర్మాణ శాఖ మెనెజింగ్ డైరెక్టర్ వి.పి .గౌతమ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 3,04,341 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా ఎస్సీ లకు 80,374 లక్షలు,ఎస్టీ లకు 53,734 లక్ష ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేశామని వివరించారు. ప్రభుత్వ ధనంతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను కమిషన్ చైర్మన్ ఆదేశాల ప్రకారం నిర్దిష్ట కాలంలో కనీస సదుపాయాలు కల్పించి పేదలకు అందజేయాలని కలెక్టర్ లకు అధేశాలు జారి చేశామని ప్రత్యేక అధికారి ద్వారా పర్యవేక్షణ చేసి త్వరగతిన పేదలకు పంపిణి చెస్తామని తెలిపారు.

# వర్షం పడిందా - నడులోతు నీళ్లు..కష్టాలు తప్పేనా!



**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 7:(నవభూమి ప్రతినిధి)** తురక చెరువు నుండి పాపాయికుంటలోకి డ్రైనేజ్ రెయిన్ వాటర్ మళ్లించడం వల్ల శ్రీనివాస్ నగర్ కాలనీ నుంచి సిరి బాలాజీ దాకా వర్షం పడిన ప్రతిసారి రోడ్డు మొత్తంనడుము వారికి నీళ్లు రాజధాని స్కూల్ మీదుగా రెడ్డి వెన్యూ దగ్గర ఎస్ ఎన్ డి పి లో కలిపితే ఈ కష్టాలు మాకు ఉండవు కదా. ఎవరికోసమో పాపయ్య కుంటలో నీళ్లు కలిపితే ఎలా అంటున్నారు.అధికారులు చర్యలు తీసుకోని సమస్యను పరిష్కరించాలన్నారు.

## పోలీసుల దాడిలో గాయపడిన దళితుల విచారణకు నేడు పర్యటించనున్న రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 7:** మెదక్ జిల్లా చేగుంట మండలం బొనాల కొండాపూర్ లో పోలీసుల దాడి పై విచారణకు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య పర్యటించనున్నట్లు దళిత బహుజన ఫ్రెండ్ మెదక్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్ఒ ఒక ప్రకటనలు తెలిపారు . రెండు నెలల క్రితం పోలీసుల చేతిలో దాడికి గురైన బాధిత దళితులను పరామర్శించి,దాడి పై విచారణ కు శు క్రవారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య వస్తున్నారని డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజివ్ వివరించారు. జూన్ నెలలో మఫ్టిలో వచ్చిన బైంసా పోలీసులు దళిత యువకుడు సురేష్ ను చిత్రహింసలకు గురి చెయడాన్ని ప్రశ్నించిన దళితులను చేగుంట ఎస్.ఐ చైతన్య రెడ్డి అర్ధరాత్రి బహిరంగంగా చిత్ర హింసలకు గురిచేసి 8 మంది దళితుల పై పోలీసుల పైననె దాడి చేశారని అక్రమ కేసులు బానాయించి జైలుకు పంపారని తెలిపారు. ఈ దాడి కి గురైన మైసయ్య మరణించాడని తెలిపారు. ఈ పోలీసు దాడి పై విచారణ చెసెందుకు శుక్రవారంనాడు ఉదయం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ లు వస్తున్నారని తెలిపారు.

## యుద్ధ ప్రాతిపదికన ప్రధాన రహదారి కల్వర్టు పనులు పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల



**ఉప్పల్ -నవభూమి :** ఉప్పల్ నియోజకవర్గంలో చిల్కానగర్ ప్రధాన రహదారి లో 17 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న బాక్స్ కల్వర్టు పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పర్యవేక్షించిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్. జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడుతూ బాక్స్ డ్రైన్ నిర్మాణ సమయంలో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అధికారుల పర్యవేక్షణ ఉండాలని, బాక్స్ డ్రైన్ పనులను త్వరతగతిన పూర్తయ్యే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఉప్పల్ నుండి చిల్కానగర్ నుండి ఎక్కువ మంది ప్రజలు ఉపయోగించే రోడ్డు కాబట్టి మరియు వేరే ప్రాంతాల కు వెళ్లడానికి కూడా ఇది ప్రధాన రహదారి కాబట్టి అధికారులు దీనిపై అధిక చొరవ చూపి వీలైనంత తొందరలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఈ వెన్నెల గౌడ్, ఏఈ రాధిక, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, బాణాల నారాయణరెడ్డి, షఫీ, గడ్డ బాలు ,బంటి గౌడ్ వర్క్ ఇన్స్పెక్టర్ కేదార పాల్గొన్నారు

## పేద విద్యార్థులకు మదర్ స్వచ్ఛంద సంస్థ నోటు పుస్తకాల పంపిణీ

**బూర్గంపాడు ఆగష్టు 7 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలో ముసలిమడుగు గ్రామ పంచాయతీ చెందిన సందెళ్ళ రామాపురం ప్రభుత్వ పాఠశాలలో మదర్ స్వచ్ఛంద సంస్థ సామాజిక సేవా కార్యక్రమాలలో బూర్గంపహాడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ చేశారు

## ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల చట్టం పోరుబాట చేయవలసిన
# అవసరం ఎంతైనా ఉంది

■ సోషలిస్ట్ కూటమి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సింగం శ్రీనివాస్ డిమాండ్





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 7:** గురువారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జరుగుతుందని చెప్పారు ఈ సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు చట్టంపై పోరాటం చేస్తున్నామని ఆయన తెలిపారు మండల మండల్ కమిషన్ నివేదిక అమలు చేయాలని ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని ఆయన కోరారు సోషలిస్ట్ కూటమి జాతీయ కార్యదర్శి ఎల్ జై బాబు మాట్లాడుతూ ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు ఉండాలని డిమాండ్ చేశారు సోషలిస్ట్ కూటమి తెలంగాణ మహిళా కార్యదర్శి నాగవర్ణ రాణి మాట్లాడుతూ ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు ఉండాలని కోరారు టి యు ఎస్ సి తెలంగాణ కార్యదర్శి ఎన్ రాజు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ ఓబీసీలకు ప్రైవేటు రంగంలో రాజకీయ రిజర్వేషన్ ఉండాలని తమ లక్ష్యమని అందుకోసం పోరు బాట చేస్తున్నామని తెలిపారు సోషలిస్ట్ కూటమి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీలకర్ర బాలస్వామి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలకు బీసీలకు ఓబీసీలకు ప్రైవేటు రంగంలో రాజకీయ రిజర్వేషన్లు ఉండాలని కోరారు రాజకీయ రిజర్వేషన్లు ప్రైవేట్ రంగంలో ఉండాలని కూనపరెడ్డి ఐఏఎస్ అధికారి, చంద్రశేఖర్ రెడ్డి,సోషలిస్ట్ సాంస్కృతి కళామండలి అశ్విని పూలే సోషలిస్టు నేత డాక్టర్ అన్నదాత లక్ష్మి తదితరులు పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా పోస్టర్ ను రిలీజ్ చేశారు

## కేంద్ర మంత్రి వీరేందర్ కుమార్ కలసిన మంత్రివర్యులు
## అడ్లూరి లక్ష్మణ్ కుమార్,కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 7 :** కలాంగుల పెన్షన్ 300 రూపాయలు నుండి 3000 వేల కి పెంచాలి వికలాంగుల కి పెన్షన్ అర్హత నీ 80 శాతం నుండి 40 శాతం కి తగ్గించాలి బాల్యం నుంచే వికలాంగుల కి పెన్షన్ ఇవ్వాలి వికలాంగుల కి ఇచ్చే ఉచిత పరికరాలు 40 శాతంబెంచ్ మార్క్ వైఖల్యం కే ఇవ్వాలి కేంద్రం పెన్షన్ పెంచకపోతే ఆందోళన తప్పదు పెద్ద ఎత్తున వికలాంగుల తో కలసి ఉద్యమిస్తాం ఈ రోజు మధ్యాహ్నం 2:30 నిముషాలు కి లి లిగవర్నమెంట్ ఆఫ్ ఇండియా డాక్టర్ వీరేందర్ కుమార్ కేంద్ర మంత్రివర్యులు ని శాస్త్రి భవన్లి లో లికేంద్ర మంత్రిలి లికార్యాలయం లోలి లితెలంగాణలి ఎస్సీ, ఎస్టీ,మైనారిటీ, వికలాంగుల, వయో వృద్ధుల, ట్రాన్స్ జెండర్ ల సంక్షేమ శాఖలి లిమంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలంగాణ వికలాంగులలి లికార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య తో కలసి వినతి పత్రంలి లిఅందజేస్తూ వికలాంగుల సంక్షేమ ములో పలు అంశాల ను వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారంలి చేయాలి అని కోరారు ముఖ్యం గా 18 సంవత్సరాల నుండి 79 సంవత్సరాలవరకు ఉన్నా వికలాంగుల కి 300 రూపాయలు పెన్షన్, 80 సంవత్సరాల ఆ పైనా ఉన్నలి లివికలాంగుల కి 500 రూపాయలు పెన్షన్ నీ కేంద్ర ప్రభుత్వం క్రిందలి లిఇస్తున్నారు అని 2014 నుండి బీజేపీ కేంద్రం లో అధికారం లోకి వచ్చాక ఒక్కలి లిరూపాయి కూడా పెంచలేదని గుర్తు చేశారు ఇప్పుడు ఈ 300 రుపాయలు వికలాంగుల ప్రాదమికలి లిఅవసరాలకి ఏమాత్రం సరిపోదని ఈ పదేండ్లలో నిత్యావసర వస్తువులు ధరలు 500 ల రేట్లులి లిపెరిగాయి అని ఇప్పుడు కేంద్రం ప్రవేశ పెడుతున్న బడ్జెట్ కూడా దాదాపు 20 లక్షల కోట్లు దాటింది అని, వికలాంగులలి లిహక్కుల చట్టం-2016 ప్రకారం వికలాంగులకి 5%బడ్జెట్ అనగా 1 లక్ష కోట్ల రూపాయి లులి లివస్తుందని ఈ మొత్తం కేటాయించి దేశ వ్యాప్తంగా ఉన్న వికలాంగుల పెన్షన్ కనీసం 3000 రూపాయలు కి పెంచాలి అనిలి కోరారు ప్రస్తుతం 80 శాతంవైఖల్యం ఉంటేనే పెన్షన్ ఇస్తున్నారు



అని,18 ఏండ్లు నిండితేనే పెన్షన్ ఇస్తున్నారు దఅని ఇది సరియైన విధానంలి కాదు అని లిఇది పార్లమెంట్ యాక్ట్ వికలాంగుల హక్కుల చట్టం -2016 కి విరుద్ధం అని ఈ చట్టం ప్రకారం 40 శాతం బెంచ్ మార్క్లి లివైఖల్యం కి అన్నీ సంక్షేమ పథకాలు కి అర్హులు అని తెలంగాణ రాష్ట్రం లో మేము 40 శాతం కే పెన్షన్ ఇస్తున్నాము అని,లి లివికలాంగులు గా పుట్టగానే వైఖల్య ధ్రువీకరణ పత్రం ఇచ్చి, 4016 పెన్షన్ ఇస్తున్నాము అనిలి లిత్వరలో నే ఈ పెన్షన్ 6000 కి పెంచుతాం అని కేంద్రం కూడా తెలంగాణ నీ రోల్ మోడల్ గాలి లితీసుకోని మార్పులు చేయాలి అని కోరారు తెలంగాణలో వికలాంగుల కార్పొరేషన్ ద్వారా అందించే ఉచిత సహాయ ఉపకరణాలు దేశం లో ఎక్కడ లేని విదంగా 40 శాతంవైఖల్యం కే ఇస్తున్నాములి లిఅని కేంద్రం కూడా 40 శాతంవైఖల్యం కే వికలాంగుల పరికరాలు ఇవ్వాలి అని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ,ఎస్టీ ,మైనారిటీ వికలాంగుల, వయోవృద్ధుల, ట్రాన్స్ జెండర్ ల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్తో పాటు తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ తో పాటు కాంగ్రెస్ చేనేత విభాగంలి లిచైర్మన్ గూడూరి శ్రీనివాస్, పెఠిక కుల కార్పొరేషన్ సాధన సమితి అసోసియేట్ ప్రెసిడెంట్ కోటలి లిమల్లికార్జున్ రావ్ లు పాల్గొన్నారు

## రేపు సిట్ ముందుకు బండి సంజయ్
# ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ

**హైదరాబాద్ - ఆగష్టు 7:(నవభూమి ప్రతినిధి)** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే పలువురు నేతలను విచారించిన సిట్ వారి నుంచి వాంగ్మూలాలను సేకరించిన విషయం తెలిసిందే.. అయితే తాజాగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను సిట్ విచారించనుంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను రేపు సిట్ అధికారులు విచారించనున్నారు. అనంతరం ఆయన వాంగ్మూలాన్ని సిట్ రికార్డు చేయనుంది. ఈ నేపథ్యంలో ఫోన్ ట్యాపింగ్ విచారణపై గురువారం కేంద్ర హోం శాఖ అధికారులు ఆయనతో భేటీ అయ్యారు. కేంద్ర హోం శాఖ అధికారులు ఫోన్ ట్యాపింగ్ విచారణపై ఆయనతో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ భేటీలో మాజీ పోలీస్ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నట్లు సమాచారం. ̌త బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేసిందన్న ఆరోపణలపై సిట్ విచారణ కొనసాగుతుంది. అయితే గతంలో తన ఫోన్, బంధువుల ఫోన్‌లు ట్యాప్ చేయబడ్డాయని బండి సంజయ్ ఆరోపించారు. ఇప్పటికే పలువురిని విచారించిన సిట్ ఆయన చేసిన ఆరోపణలపై బండి సంజయ్‌ను విచారించనుంది. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఉన్న విషయం తెలిసిందే.

# గద్దర్ ద్వితీయ వర్ధంతిలో పాల్గొని విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు

### గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి జి వి సూర్య కిరణ్

**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, ఆగస్టు 7:** గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజా యుద్ధ నౌక గద్దర్ అన్న ద్వితీయ వర్ధంతి రవీంద్ర భారతిలో నిర్వహించిన సభలో స్వచ్ఛందంగా పాల్గొవిజయ విజయవంతం చేసిన వారందరికీ గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి జి.వి. సూర్య కిరణ్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గద్దర్ అన్న అభిమానులు, ఆత్మీయులు, కవులు, కళాకారులు, సాహితీవేత్తలు, విద్యావేత్తలు, మేధావులు, ప్రజా సంఘాల నాయకులు, సామాజికవేత్తలు, ప్రజా ప్రతినిధులు,అదేవిధంగా రాష్ట్రంలో అనేకచోట్ల గద్దర్ అన్న ద్వితీయ వర్ధంతి సంస్మరణ సమావేశాలు నిర్వహించిన ప్రతి ఒక్కరికి మరియు గద్దర్ ఫౌండేషన్ పిలుపుమేరకు కవితలు, పాటలు పంపిన కవులు రచయితల అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలి పారు.ఈ కార్యక్రమానికి తోడ్పాటునందించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్ రేవంత్ రెడ్డి కి, మరియు ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కకి, మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కి మరియు తెలంగాణ భాష ,సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ కి, గద్దర్ ఫౌండేషన్ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు

# ప్రేమ పేరుతో మోసం

### ప్రియుడిపై మోజు.. భర్తకు విడాకులు

### గర్భవతిని చేసి పెళ్లి మాట తప్పిన ప్రియుడు

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి,ఆగస్టు 7:** ప్రియుడిపై మోజుతో భర్తకు విడాకులు ఇచ్చిన ఓ యువతిని ఆ ప్రియుడే మోసగించాడు. వివాహం చేస్తానని నమ్మించి శారీరకంగా ఉపయోగించుకుని.. గర్భవతిని చేసిన అనంతరం మొహం చాటేశాడు. బాధితురాలు మధురా నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసును కేపీహెచ్‌బీ పోలీసులకు బదిలీ చేశారు. పోలీసుల కథనం ప్రకారం...ఆంధ్రప్రదేశ్‌లోని బాపట్లకు చెందిన 24ఏళ్ల యువతి మధురా నగర్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తోంది. ఆమెకు ఐదేళ్ల క్రితం పెళ్లి కాగా, భర్తతో విభేదాల నేపథ్యంలో విడిగా ఉంటోంది. ఈ సమయంలో దూరపు బంధువు గోపి ప్రేమ పేరుతో దగ్గరయ్యాడు. అతని ఒత్తిడితో భర్తకు విడాకులు ఇచ్చింది. అనంతరం గోపి తన ప్రేమను అవకాశంగా మలుచుకుని.. జేఎన్టీయూ పరిధిలోని రూమ్, మధురానగర్, కూకట్పల్లి ప్రాంతాల్లోని ఓయో లాడ్జీలకు తీసుకెళ్లి పలుమార్లు శారీరక సంబంధానికి పాల్పడ్డాడు. ఈ క్రమంలో యువతి గర్భవతిగా మారింది. పెళ్లి విషయాన్ని అడిగితే గోపి తప్పించుకు తిరుగుతూ కాలం గడిపాడు. తనని మోసం చేసి మరో యువతిని పెళ్లి చేసుకోబోతున్నాడని తెలుసుకున్న బాధితురాలు గోపి కుటుంబ సభ్యులతో పాటు అతను పెళ్లి చేసుకోబోయే యువతి కుటుంబ సభ్యులను కలిసింది. అయితే గోపి సోదరుడు ఆమెను తీవ్ర పదజాలంతో దూషిస్తూ బెదిరింపులకు పాల్పడ్డాడు. ఈ నేపథ్యంలో బాధితురాలు మధురా నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా...జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసును కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసినట్లు అధికారులు తెలిపారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రక్షాబంధన్

**మేడ్చల్, ఆగస్టు7:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని ఉన్నత పాఠశాలలో రక్షాబంధన్ ఘనంగా జరుపుకున్నారు. ముందుగా విద్యార్థుల చేత రాఖీ తయారీ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు వారు ఇంటి వద్ద నుండి తెచ్చుకున్న సామాగ్రితో రంగురంగుల రాఖీలను తయారు చేసి ఆకట్టుకున్నారు. ఆ తరువాత నీవు నాకు రక్షా నేను నీకు రక్ష మనం పాఠశాలకు దేశానికి రక్షా అనే నినాదంతోటి



విద్యార్థినీ విద్యార్థులందరూ ఒకరికి ఒకరు రక్షలు కట్టుకొని రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు లు గడప నవీన్, పద్మలత, రంగారావు, రాంబాబు, వసీం, స్వరూపారాణి, విజయలక్ష్మి, రీతు, ప్రభాకర్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూహెచ్‌లో హ్యాండ్లూమ్ దినోత్సవం

- చేనేతకు మద్దతుగా ఉద్యోగులు, విద్యార్థుల విశేష స్పందన
- ఖాదీ దుస్తులు ధరించడం చేనేత కార్మికుల జీవనోపాధికి మద్దతు తెలియజేయడమే
- చేనేత భారత వైవిధ్యాన్ని ప్రతిబింబించే రంగం






**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 7 :** చేనేత రంగాన్ని ప్రోత్సహించేందుకు జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ (జేఎన్టీయూహెచ్) ఘనంగా హ్యాండ్లూమ్ దినోత్సవాన్ని నిర్వహించింది. బుధవారం ఉదయం విశ్వవిద్యాలయ అడ్మినిస్ట్రేటివ్ భవనానికి ఎదురుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. శోభారాణి సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రెక్టర్ డా. కె. విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావుతో పాటు వివిధ కాలేజీల ప్రిన్సిపాళ్లు, విభాగాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది (ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు సహా) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ...ఖాదీ దుస్తులు ధరించడం మన సంస్కృతి గుర్తింపే కాదు, చేనేత కార్మికుల జీవనోపాధికి మద్దతు కూడా అన్నారు. వోకల్ ఫర్ లోకల్ భావనను ఆచరణలోకి తీసుకురావాలంటే మనం స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని తెలిపారు. అందుకే ప్రతి శనివారాన్ని హ్యాండ్లూమ్ డేగా పాటిస్తూ ఖాదీ దుస్తులు ధరించాలని సిబ్బందికి సూచించారు. ఇది తప్పనిసరి కాదు కానీ మన ఆత్మనిర్భరతకు ఇది మద్దతుగా ఉంటుంది అని తెలిపారు. ఈ సందర్భంగా ఉపన్యాసాల్లో చేనేత కార్మికుడి చేతిలోనే దేశ బలం ఉందనే మహాత్మా గాంధీ వాక్యాన్ని స్మరించుకున్నారు. అలాగే చేనేత భారత వైవిధ్యాన్ని ప్రతిబింబించే రంగం అన్నారు. వేలాది మంది కార్మికుల నైపుణ్యానికి నిలయంగా ఉందన్న ప్రధాని వ్యాఖ్యలను గుర్తు చేశారు. విశ్వవిద్యాలయ సిబ్బంది అందరూ చేనేత వస్త్రాలు ధరించి తమ మద్దతును చేనేత సముదాయాలకు తెలియజేశారు. దేశీయ కళలకు గౌరవం తెలియజేసేలా కార్యక్రమం ఉత్సాహభరితంగా ముగిసింది.

# ఇంటి వద్దకే ఎఫ్ఐఆర్..!

- సైబరాబాద్ సీపీ ఆదేశాల మేరకు బాలానగర్‌లో వినూత్న ప్రయోగం
- వయోవృద్ధుల ఫిర్యాదుపై నేరుగా ఇంటికి వెళ్లిన పోలీసులు





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 7 :** సాధారణంగా పోలీస్ స్టేషన్‌లోకి వెళ్లి ఫిర్యాదు ఇచ్చిన తరువాత ఎఫ్ఐఆర్ కోసం రోజుల తరబడి చక్కర్లు కొట్టాల్సిన పరిస్థితి కనిపిస్తుంది. అయితే, సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మొహంతి, ఐపీఎస్ ఆదేశాల మేరకు బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వినూత్నమైన విధానానికి శ్రీకారం చుట్టారు. బాలానగర్ సీఐ నర్సింహా రాజు నేతృత్వంలో బుధవారం వయోవృద్ధుల ఫిర్యాదును పరిశీలించిన పోలీసులు ఎఫ్ఐఆర్‌ను నమోదుచేసి, గురువారం నేరుగా వారి ఇంటికి వెళ్లి అందజేశారు. సీఐ నర్సింహా రాజుతో పాటు ఎస్ఐ సరితా పటేల్ రెడ్డి, వినోద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫిర్యాదు దారులు పోలీసుల వ్యవహారశైలిని మెచ్చుకుంటూ హర్షం వ్యక్తం చేశారు. పోలీస్ వ్యవస్థపై తమకు మరింత విశ్వాసం ఏర్పడిందని పేర్కొన్నారు. స్థానికులు కూడా ఇది ఎంతో వినూత్నమైన ప్రయత్నంగా అభివర్ణించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ...వయోవృద్ధులు, వికలాంగులు పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా, వారి ఇళ్లకే వెళ్లి ఎఫ్ఐఆర్‌ను అందించాలనే ఉద్దేశంతో ఈ విధానాన్ని ప్రారంభించానన్నారు. ముఖ్యంగా సున్నితమైన కేసుల విషయంలో మఫ్టీలో వెళ్లి ఎఫ్ఐఆర్‌లను అందజేస్తామని తెలిపారు. ప్రజలలో పోలీసులపై నమ్మకాన్ని పెంచేందుకు ఇదొక ముందడుగు అని వివరించారు.

# లబ్ధిదారులకు సిఎం సహాయనిధి చెక్కుల అందజేత

- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 7:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పలువురు పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వెంటనే స్పందించి ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- , ముఖ్యమంత్రి సహాయనిధి సిఎం ఆర్ఎఫ్ ఎ మంజూరు చేయించి ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బౌరంపేట్ వాసులు - దుద్దు నర్సింగ్ రావు రు. 30,000/- , 126- డివిజన్ జగద్గిరిగుట్ట వాసులు సర్వేపల్లి పద్మ కు. రూ. 60,000/- , బాచుపల్లి వాసులు పద్మజ రూ. 60,000/- , 132 డివిజన్ సుచిత్ర వాసులకు నారెడ్ల మధుసూదన్ రెడ్డి రూ. 60,000/- , బాచుపల్లి వాసులు కమ్మని దామోదర్ కి రూ. 20,000/- - సిఎం ఆర్ఎఫ్ జూరి పత్రాలను చెక్కులు అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేదప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# భారీ వర్షం.. అప్రమత్తంగా ఉండండి

## చౌదరి గూడ ప్రజలకు సూచనలు చేసిన యువనాయకుడు తాళ్ల ప్రసాద్ గౌడ్



**రాజేంద్రనగర్ నవభూమి శంషాబాద్:** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ మండలం గ్రామలా పరిధిలో గురువారం సాయంత్రం నుంచి కురుస్తున్న భారీ వర్షంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యువ నాయకుడు తాళ్ల ప్రసాద్ గౌడ్ సూచించారు.అత్యవసరమైతే తప్ప ఇంటి నుండి బయటకు రాకూడదని, విద్యుత్ స్థంభాలు, తీగలు, ఇతర విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండాలని సూచించారు. చెరువులు, వాగులు, కుంటల వద్దకు సెల్ఫీల కోసం వెళ్లకూడదని హెచ్చరించారు.పాతవాటిల్లలో నివసించే వారు తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలన్నారు. గ్రామాల మధ్యనున్న వంతెనలు, కాలువలు,భారీ వర్షాలకు కూలిపోయే అవకాశం ఉన్నందున అటువంటి ప్రాంతాల్లో నివసించే వారు అధిక జాగ్రత్తలు పాటించాలన్నారు.అత్యవసర పరిస్థితుల్లో తనను నేరుగా సంప్రదించవచ్చని, ఎప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పోలీసులకు రాఖీ కట్టిన మాజీ కౌన్సిలర్






**మేడ్చల్- ఆగష్టు 7:(నవభూమి ప్రతినిధి)** పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో ఏసీపీ, సీఐ, ఎస్సై, కానిస్టేబుల్, సోదరులకు మాజీ కౌన్సిలర్ అమరం సరస్వతి మోహన్ రెడ్డి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విధి నిర్వహణలో కుటుంబాలకు దూరంగా ఉండి 24 గంటలు ఉద్యోగ నిర్వహణలో నిత్యం ప్రజల సమస్యలకు పరిష్కరించేందుకు పండుగలను తమ కుటుంబాలను వదిలి ప్రతిరోజు విధులకు హాజరై ప్రతి అక్కాచెల్లెళ్లకు మహిళలకు భద్రతగా మేము ఉన్నామంటూ ధైర్యం ఇచ్చే పోలీసులకు అక్కాచెల్లెళ్ల ఆత్మీయతను పంచడానికి మేమున్నాము అని గుర్తు చేస్తూ రాఖీలు కట్టడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు బట్టి కాడి నవనీత, ప్రధాన కార్యదర్శి పాకనాటి భారతి, రాష్ట్ర మహిళా మోర్చా స్పోక్స్ పర్సన్ వెలగపూనీ సరితారావు, కొంపల్లి మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి మాధురి, సీనియర్ నాయకురాలు దుర్గ తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ నేత బొల్లోజు అయోధ్యకు ఘన నివాళి

**జూలురుపాడు, ఆగస్ట్ 07 (నవభూమి ప్రతినిధి)-** భారత కమ్యూనిస్టు పార్టీ (సి పి ఐ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు బొల్లోజు అయోధ్య చారి (73) బుధవారం రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందారు. ఆయన మృతి సీపీఐ పార్టీకి తీరని లోటని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ అన్నారు. మండల కేంద్రంలో పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో గురువారం అయోధ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# ఎస్ఆర్సీ 6వ వార్షికోత్సవ వేడుకలో పాల్గొన్న పరమేశ్వర్‌రెడ్డి

**ఉప్పల్ -నవభూమి-** సైంటిఫిక్ రీసెర్చ్ అండ్ కమ్యూనిటీ 5వ వార్షికోత్సవ వేడుకలో ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి అతిథులుగా కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుక ప్రారంభించారు. ఈ సందర్భంగా మందుముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ యువనాయకులు- సైంటిఫిక్ రీసెర్చ్ అండ్ కమ్యూనిటీ వ్యవస్థాపకులు తన్నీరు శ్రీహరి ఒక్కరుగా ప్రారంభించి కార్పొరేట్ స్థాయిలో సంస్థను అభివృద్ధికి తీసుకొచ్చి 6వ వార్షికోత్సవ వేడుకను నిర్వహించడం అభినందనీయం అని తెలిపారు.స్టార్టప్ సంస్థను స్థాపించాలనే నేటి తరం యువతకు శ్రీహరి మార్గదర్శకులు అని అభినందించారు.విద్యావంతులైన యువత ప్రభుత్వ ఉద్యోగాలకై ప్రయత్నిస్తూనే స్టార్టప్ కంపెనీలు,స్వయం ఉపాధి సంస్థలను స్థాపించాలని కోరారు.కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ- ఎస్ఆర్సీ సిఈఓ తన్నీరు శ్రీహరి,స్థానిక విద్యావంతులు ఎస్ఆర్సీ సంస్థను స్థాపించి స్థానిక యువతకు ఉపాధి కల్పించడం యువతకు స్ఫూర్తిదాయకులని అభినందించారు. తాను ఉపాధి కల్పిస్తూ 70మంది ఉద్యోగుల కుటుంబాలకు బాసటగా నిలవడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్,మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్,లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షులు బి,శివరామ కృష్ణ,కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏఎస్ రావ్ నగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు కొత్త అంజిరెడ్డి,సిపిఎం నాయకులు కురునెల్లి




వెంకట్, ఎంపియూపిఎస్ కాప్రా ప్రధానోపాధ్యాయులు వి,రామ్ రెడ్డి అతిథులుగా హాజరై ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు అవార్డులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కాంగ్రెస్ నాయకులు పి పవన్ కుమార్,పడమటి మల్లారెడ్డి, బాబురావు,కొబ్బనూరి నాగరాజు శ్రీధర్ రెడ్డి,సంతోష్ చారి,జి,సత్యనారాయణ, తోట కూర శ్రీకాంత్, మూర్తూజా,బాలయ్య, ప్రదీప్,అహ్మద్,ఆకుల సంతోష్,మనోజ్ కుమార్, కనకరాజు,హరి,విజయ్,దయ తదితరులు స్థానిక నాయకులు ఎన్ మహేష్, సత్తయ్య,సత్యనారాయణ, కుమార్,రామకృష్ణ తదితరులు ఎస్,ఆర్,సి ఉద్యోగులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఎనర్జీ కారిడార్ కింద తెలంగాణ ట్రాన్స్‌కో ప్రతిపాదనలకు అనుమతి ఇవ్వండి

- **కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్‌ను కోరిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 7:** టీఈఎస్‌ట్రాన్స్‌కో సంస్థ గ్రీన్ ఎనర్జీ కారిడార్ – దశ 3 కింద సమర్పించిన రాష్ట్రాంతర విద్యుత్ ప్రసరణ వ్యవస్థ ప్రతిపాదనలకు సంబంధించి అనుమతులు ఇవ్వడని కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్లాల్ కట్టర్‌ను గురువారం ఢిల్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కలిసి విజ్ఞప్తి చేశారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ దశలో సౌర విద్యుత్ సంస్థ మొదట తెలంగాణ రాష్ట్రంలోని ఐదు జిల్లాలలో మొత్తం 13.5 గిగావాట్ల సామర్థ్యం గ్రీన్ పవర్ జోన్‌లను గుర్తించింది. వీటి ద్వారా విండ్, సోలార్ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను ఎగుమతి చేయాల్సి ఉంటుందనీ డిప్యూటీ సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. తరువాత, , టీజీ రెడ్ కోలతో విస్తృతంగా చర్చించిన అనంతరం, భూమి లభ్యత పునర్వినియోగ విద్యుత్ సాధ్యతలను పరిగణనలోకి తీసుకొని, ఈ ఆర్ ఇ జోన్‌ల సామర్థ్యం 19 గిగావాట్లకు పెంచినట్లు వివరించారు. ఇది రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాలను కవర్ చేస్తోంది. ఈ సవరణకు అనుగుణంగా, టీజీ ట్రాన్స్కో మొత్తం 19 గిగావాట్ల విద్యుత్ సామర్థ్యం కలిగిన 8 ట్రాన్స్‌మిషన్



పథకాలతో కూడిన సమగ్ర ప్రతిపాదనను తయారు చేసి, దాని అంచనా వ్యయం రూ. 6,895 కోట్లుగా పేర్కొంటూ కేంద్ర విద్యుత్ ప్రాధికారసంస్థకు సమర్పించిందనీ తెలిపారు. ఈ నేపథ్యంలో టీజీ ట్రాన్స్కో సంస్థ సమర్పించిన ఈ 8 పథకాల ద్వారా 19 గిగావాట్ల విద్యుత్ నికాసానికి సంబంధించిన ప్రతిపాదనను వీలైనంత త్వరగా ఆమోదించవలసిందిగా కోరారు. ఇది రాష్ట్రంలో గ్రీన్ పవర్ అభివృద్ధిని గ్రిడ్ ఇంటిగ్రేషన్ కార్యక్రమాలను వేగవంతం చేయడంలో సహాయ పడుతుందనీ డిప్యూటీ సీఎం వివరించారు

# వికలాంగ పిల్లల హక్కుల పరిరక్షణకు కృషి

- **తెలంగాణ రాష్ట్ర శిశు హక్కుల సంరక్షణ కమిషన్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన సంస్థల నుండి ప్రముఖ నిపుణుల బృందం**

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 7 :** పునరావాసం, విద్య, వికలాంగుల శక్తీకరణకు అంకితమైన ఈ నిపుణుల బృందం, కమిషన్ ఛైర్‌పర్సన్ శ్రీమతి సీత దయాకర్ రెడ్డి ని, కమిషన్ సభ్యులు శ్రీమతి వందన గౌడ్, శ్రీమతి అపర్ణా, శ్రీమతి చందన శ్రీమతి సరిత ని కలిసి ముచ్చటించారు. ఈ సమావేశంలో, వికలాంగ పిల్లల హక్కుల పరిరక్షణ మరియు ప్రోత్సాహంపై కమిషన్ చేస్తున్న కృషిలో భాగస్వామ్యం కావాలన్న ఆసక్తిని బృందం వ్యక్తం చేసింది. పిల్లల పునరావాసం మరియు సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకున్న కార్యక్రమాలలో తమ సహకారాన్ని అందించేందుకు వారు సిద్ధమని తెలియజేశారు. ఛైర్‌పర్సన్ సభ్యులు, బాల హక్కుల పరిరక్షణ, పునరావాసం సమగ్ర అభివృద్ధి కోసం ఈ నిపుణులు జాతీయ స్థాయిలో అందిస్తున్న విలువైన సేవలను ప్రశంసించారు అభినందించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ నిపుణులు:డా. ఆర్. శిల్ప మణోగమా, అసోసియేట్ ప్రొఫెసర్, న్యూఢిల్లీ ఎం. కవన్, , హెడ్ ఆఫ్ యూనిట్, , చెన్నై డా. దత్తాత్రేయ రాయ్, వృత్తి సలహాదారు, రెయుమటాలజీ విభాగం, , న్యూఢిల్లీ శ్రీ రాకేశ్ రాజన్, అసిస్టెంట్ డైరెక్టర్, క్షేత్ర శ్రమ ఉపాధి మంత్రిత్వ శాఖ, నేషనల్ కేరియర్ సర్వీస్ శ్రీమతి మమత అగర్వాల్, స్వతంత్ర పునరావాస విద్య నిపుణురాలు మిస్ పి. హెప్సిబా మాణిక్య లతా, పునరావాస ప్రాక్టీషనర్, ప్రతి పిల్లవాడు సమానంగా అభివృద్ధి చెందేందుకు మరియు న్యాయమైన అవకాశాలను పొందేందుకు రాష్ట్రంలో ఇలాంటి జాతీయ స్థాయి సంస్థలతో సహకారాన్ని కొనసాగించాలన్న దృఢ సంకల్పాన్ని కమిషన్ వ్యక్తం చేసింది.

## తెలంగాణ చేనేతకు దేశవ్యాప్తంగా గుర్తింపు

**ఖైరతాబాద్-నవభూమి:** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని పీపుల్స్‌ప్లాజాలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శనను వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా చేనేత కళాకారులు తయారుచేసిన ఉత్పత్తులను పరిశీలించి వారిని అభినందించారు. త్రిళింగ పట్టు చీరలను, తెలంగాణ అథెంటిక్ వీవ్స్ లోగోను ఆవిష్కరించి, కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత పురస్కారాలకు ఎంపికైన కళాకారులను సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చేనేత రంగంలో తెలంగాణ దేశంలోనే ప్రత్యేక గుర్తింపును పొందిందని, కార్మికుల సంక్షేమం, జియోట్యాగింగ్, అభివృద్ధిలో తెలంగాణ మొదటిస్థానంలో ఉందని తెలిపారు.

# హైడ్రాకు ఫిర్యాదు చేసిన వ్యక్తిపై కుత్బుల్లాపూర్‌లో హత్యాయత్నం






**కుత్బుల్లాపూర్- ఆగస్టు 7:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం భగత్ సింగ్ నగర్ సర్వే నంబర్ 155 లో ప్రభుత్వ స్థలం కబ్జాదారుల పాలవుతుంది, అక్రమ నిర్మాణాలు చేపట్టి అమ్మకాలు చేపడుతున్నారని దానిని కాపాడాలని స్థానిక వ్యక్తి దూదేకుల, అల్లా బక్షు (55) అనే వ్యక్తి గతంలో హైడ్రాకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కబ్జా స్థలానికి గతంలో హైడ్రా అధికారి రంగనాథ్ నేరుగా పరిశీలించి కబ్జాను అడ్డుకోవాలని రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు ఆదేశించివెళ్లిపోయారు. అయితే అధికార పార్టీ ప్రోత్బలంతో, గాజులరామారం సర్కిల్ అధికారుల నిర్లక్ష్యంతో సర్వేనెంబర్ 155 లో ఎటువంటి అనుమతులు లేకుండా 20 కి పైగా అక్రమ నిర్మాణాలు వెలిశాయి. దీంతో ఫిర్యాదుదారుడు అల్లా బక్షు దాదాపు 100 మంది మహిళలను వెంటబెట్టుకొని ఇటీవల హైడ్రాను మరోసారి ఆశ్రయించాడు. హైడ్రా అధికారి రంగనాథ్ వచ్చి వెళ్లిన కబ్జాలు ఆగటం లేదని, నిర్మాణాలు రూపొందుకున్నాయని ఆధారాలు ఫోటోలు చూపించారు. దీంతో బాధితులతో మాట్లాడిన హైడ్రా అధికారులు ఖాళీ స్థలాన్ని కబ్జా కాకుండా గురువారం జీడిమెట్ల పోలీసుల బందోబస్తు మధ్య ఖాళీ స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. ఒకవైపు హైడ్రాధికారులు ఫెన్సింగ్ వేస్తుండగానే కొంతమంది కబ్జాదారులు ఫిర్యాదు దారుడు అల్లాబక్షుపై ఇంటికి వెళ్లి దాడిచేసారు. అల్లాబక్షుపై హత్యాయత్నం హైడ్రాకు ఫిర్యాదు చేసి స్థలాన్ని కాపాడే ప్రయత్నం చేసిన ఫిర్యాదుదారుడు అల్లా బక్షు పై భగత్ సింగ్ నగర్ ప్రాంతానికి చెందిన కొండల శ్రీధర్ రావు, బాలు అనే వ్యక్తులు 20 మందితో కలిసి తన ఇంటి పై దాడి చేశారని అల్లా బక్షు జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన తనపై జరిగిన దాడిని అడ్డుకునే ప్రయత్నం చేసిన తన భార్యపై కూడా చేసి గాయపరిచారని, చూసి అడ్డుకోకపోయినా లక్ష్మమ్మ, గత సుబ్బమ్మ లను లాగి పరేశారని, గతంలో వీడియో తీసిన యువకుడిని చితక భాదరిని, వీడియోలు డిలీట్ చేసి నిన్ను చంపేస్తామంటూ కాలనీలో భయభ్రాంతులను సృష్టించారని హైడ్రా ఫిర్యాదుదారుడు అల్లాబక్షు జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ధర్యప్తు చేపడుతున్నారు

# చేనేత దినోత్సవం సందర్భంగా పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 7 :** - చేనేత వస్త్ర ఎగ్జిబిషన్ లో 100 కు పైగా స్టాల్స్ ను ప్రారంభించిన, పరిశీలించిన మంత్రి తుమ్మల - 7 ఆగస్టు నుండి 17 ఆగస్టు వరకు కొనసాగనున్న చేనేత వస్త్ర ఎగ్జిబిషన్ - కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డ్ లకు ఎన్నికైన వారు తయారు చేసిన వస్త్ర డిజైన్లను పరిశీలించిన మంత్రి తుమ్మల - ఎగ్జిబిషన్ లో భాగంగా ఎలక్ట్రానిక్ మడత ఆసు మిషను ను పరిశీలించిన మంత్రి తుమ్మల

# ఫాక్స్ సాగర్‌ని మింగేసిన మాజీ మంత్రి

## చామకూర మల్లారెడ్డి కుటుంబం: ఆకుల సతీష్ టీమ్

**కుత్బుల్లాపూర్- ఆగస్టు 7:(నవభూమి ప్రతినిధి)-** కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో సర్వేనెంబర్ 151, 179 శ్రీశీ ఫాక్ సాగర్ చెరువు ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ లో దాదాపు 3800 గజాల పైచిలుకు స్థలంలో భారీ భవన్ నిర్మాణానికి తప్పుడు పత్రాలతో అక్రమ అనుమతులు నిర్మాణంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, హెచ్ఎండిఏ, ఇరిగేషన్, కొంపల్లి మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ సర్వేనెంబర్ 151,179, ప్లాట్ నెంబర్ 504,505 కొంపల్లి గ్రామం దుండిగల్ మండలంలో ఫాక్స్ సాగర్ చెరువు యొక్క ఎఫ్.టి.ఎల్ బఫర్ జోన్ %ూా 61 ౯ శీ ాూ%63 లో 3823 స్క్వేర్ మీటర్ల విస్తీర్ణంలో 1o1o5 అంతస్తుల భారీ భవన్ నిర్మాణానికి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కుమారుడు చామకూర భద్రారెడ్డి ఇతరులు కలిసి (శ్రీ షిరిడి సాయి బిల్డర్స్) హెచ్ఎండిఏ నుంచి టి ఎస్ బి పాస్ ద్వారా 2022లో అక్రమ అనుమతులు పొందడం జరిగింది006398/%దీూ/సవీణూ/1267/వీజుణ/2022 ్స%:02-11-2022 ఫాక్ సాగర్ చెరువు యొక్క ఎఫ్ టి ఎల్ కోఆర్డినేట్స్ %ూా% 61 నుంచి %ూా% 63 వరకు ప్రస్తుతం భవన నిర్మాణం జరుగుతున్న 90% భవనం పూర్తిగా ఎఫ్టిఎల్ బఫర్ జోన్ లో వస్తున్న కూడా ఇరిగేషన్ మరియు మున్సిపల్ మరియు హెచ్ఎండిఏ రెవెన్యూ అధికారులు ఏ విధంగా అనుమతులు ఇచ్చారు మిలియన్ డాలర్ల ప్రశ్న?. చెరువు యొక్క ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ లో అనుమతులు పొందడానికి ముఖ్యమైన కారణం టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండడమే కాకుండా బిఆర్ఎస్ హయంలో బిఆర్ఎస్ మంత్రి మల్లారెడ్డి తనకున్న అధికారంతో చెరువు ఎఫ్ టి ఎల్ /బఫర్ జోన్ లో కూడా అనుమతులు పొందాలంటే గత











బిఆర్ఎస్ ప్రభుత్వం చెరువులను రక్షించడం కన్నా భక్షించడం పైనే దృష్టి పెట్టడంగానే కనిపిస్తుంది. చెరువు అని చూపించకుండా నాలా అని చూపించుకొని అనుమతులు పొందడం అధికారులే ఇవ్వడం అంటే చెరువు కబ్జాకు సహకరించినట్టుగా స్పష్టమవుతుంది. అంతేకాకుండా ఫాక్స్ సాగర్ చెరువు మధ్యలో నుంచి మాజీ మంత్రి మల్లారెడ్డి ఫామ్ హౌస్ కు సిమెంట్ రోడ్ వేసుకున్న ఘనత కూడా అప్పటి మంత్రి ఇప్పుడు మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి చెందుతుంది. ఈ విధంగా చెరువు యొక్క ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ లో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రి మల్లారెడ్డి అండదండలతో వారి కుమారుడు భద్రారెడ్డి అధికారులను మరియు వ్యవస్థలను మేనేజ్ చేస్తూ అనుమతులు పొందడమే కాకుండా నిర్మాణం కూడా పూర్తయ్య దశకు వచ్చింది. ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వం చెరువులను కాపాడుతామంటూ హైడ్రా ఏర్పాటు చేసిన కూడా ఫాక్స్ సాగర్ చెరువు యొక్క ఎఫ్ టి ఎల్ మరియు బఫర్ జోన్ లో నిర్మాణం చేయడమే కాకుండా సామాన్య ప్రజలకు వారిని మోసం చేయడం కిందకే వస్తుంది. తక్షణమే ఫాక్స్ సాగర్ చెరువు యొక్క ఎఫ్ టి ఎల్ బ ఫర్ జోన్లో నిర్మిస్తున్న మాజీ మంత్రిప్రస్తుత ఎమ్మెల్యే మల్లారెడ్డి కుమారుడు భవనాన్ని తక్షణమే కూల్చి వేయడమే కాకుండా, తప్పుడు పత్రాలుతో అధికారులను మేనేజ్ చేసి అనుమతులు పొందడమే కాకుండా నిర్మాణం చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, అంతే కాకుండా చెరువు యొక్క ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ నిబంధనలకు వీరుద్దంగా తప్పుడు పత్రాలతో అనుమతులు ఇచ్చిన అప్పటి హెచ్ ఎండి ఏ మున్సిపల్ కమిషనర్ ఎమ్మార్వో మరియు ఇరిగేషన్ అధికారులపై చర్యలు తీసుకొని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, చందు, ఈశ్వర్ రెడ్డి, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బీసీ కమిషన్ సమావేశం

- ఉదయం 11:30 గంలకు ఖైరతాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో చైర్మన్ జి. నిరంజన్ అధ్యక్షతన సమావేశం







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 7 :** ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, శ్రీమతి రంగు బాలలక్ష్మి కమిషన్ మెంబర్ సెక్రెటరీ శ్రీమతి బాలా మాయా దేవి, ఐ.ఏ.ఎస్. పాల్గొన్నారు. ఈ సమావేశంలో కమిషన్ వివిధ అంశాలపై చర్చించింది. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేస్తున్న ఉద్యోగుల వివరాల సేకరణపై కమిషన్ సుదీర్ఘంగా చర్చించింది. సమాచార సేకరణలో చాలా విభాగాలు సరైన సమాచారాన్ని కమిషన్‌కు సమర్పించకపోవడంపై కమిషన్ తన అసంతృప్తిని తెలియజేసింది. ఈ సందర్భంగా ఈ నెల 25వ తారీఖున రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల కార్యదర్శులతో సమావేశం నిర్వహించాలని కమిషన్ నిర్ణయించింది. తదనుగుణంగా కమిషన్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాయనుంది. కేంద్ర ప్రభుత్వం సంచార జాతుల కొరకు నిర్వహిస్తున్న సీడ్ పథకం ధరఖాస్తుదారులకు డిఎన్‌టీలుగా సర్టిఫికేట్‌లు ఇవ్వడానికి సంబంధించిన విధి విధానాలపై కమిషన్ తన నివేదికను సాధ్యమైనంత త్వరగా ప్రభుత్వానికి అందజేయాలని నిర్ణయించింది. రాష్ట్రంలోని గ్రామ అభివృద్ధి కమిటీల (పణజ) పనితీరు బీసీ కులాలపై పణజల ఆగడాలపై ఒక ప్రత్యేక కమిటీ ద్వారా అధ్యయనం చేయించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సూచించాలని కమిషన్ నిర్ణయించింది. అంతేకాకుండా రాష్ట్రంలో నిర్వహించిన కులగణన వివరాలను కమిషన్ ఉపయోగనిమిత్తం అందజేయాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాయాల్సిందిగా నిర్ణయించినది. రాష్ట్రంలోని వివిధ వార్తాపత్రికలు మరియు సోషల్ మీడియాలో వస్తున్న కథనాలను దృష్టిలో పెట్టుకొని బీసీ కమిషన్ ఒక వివరణను ఇచ్చింది. రాష్ట్రంలో మతంతో సంబంధం లేకుండా సామాజికంగా విద్యాపరంగా వెనుకబడిన తరగతులకు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు కల్పిస్తున్నదని కమిషన్ తెలిపింది. బిసి ఈ గ్రూప్‌లో కూడా ముస్లింలలోని సామాజికంగా విద్యాపరంగా వెనుకబడిన తరగతులకు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ కల్పిస్తుందని కమిషన్ స్పష్టం చేసింది.

# విద్యార్థుల కంప్యూటర్ ల్యాబ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్- ఆగష్టు 7:(నవభూమి ప్రతినిధి)-** సూరారం డివిజన్ సూరారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థుల భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవడంలో కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో కీలకమని, అధునాతన పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా ఉపాధ్యాయులు వారికి కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నాయకులు బాలేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో బిఆర్ఎస్ మహిళ నాయకురాలు



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 7:(నవభూమి ప్రతినిధి)** సిఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 డివిజన్ జగద్గిరిగుట్ట పరిధిలోని సీసాల బస్తి బిఆర్ ఎస్ మహిళ నాయకురాలు సంతోష, సునీత, పద్మ ,సువర్ణ, వైష్ణవి, కుమారిగార్లు తెలంగాణ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చే కాంగ్రెస్ పార్టీ కండువాకప్పిపార్టీలోకిఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులునరేందర్ రెడ్డి, సంజీవ రెడ్డి, బి . లలిత పాల్గొన్నారు.

## కామేపల్లిలో విద్యార్థులకు వాటర్ బాటిళ్లు,సబ్బుల పంపిణీ, పరిశుభ్రతపై అవగాహన

**కామేపల్లి, నవభూమి, ఆగష్టు 7 :** కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులకు వాటర్ బాటిల్లు, సబ్బులు,కోల్గేట్ పేస్టులను గురువారం పంపిణీ చేశారు 5-10 సంవత్సరాల విద్యార్థులకు మంచినీరు,పరిశుభ్రత,మ రుగుదొడ్డి,హైజీన్ పెంచేందు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రోగ్రామ్‌ను ఒంటరియో టీచర్స్ ఫెడరేషన్- ఇంటర్నేషనల్ అసిస్టెన్స్ కమిటీ, కెనడా వారి ఆర్థిక సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా చార్డు సంస్థ చైర్మన్ సామల బాబు విద్యార్థుల హైజిన్ మెయింటెనెన్స్, శుభ్రమైన దుస్తులతో పాఠశాలకు రావడం కొరకు సంసిద్ధత వంటి అంశాలను వివరించారు.

# శేరిలింగంపల్లిలో అభివృద్ధి మా హయాంలోనే

- బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- బీఆర్ఎస్ కార్యాచరణపై సమీక్ష
- కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి సమస్యలు అడిగి పరిష్కారానికి ముందుండాలి





**కూకట్‌పల్లి/నందినగర్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 7:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకు చేపట్టిన కార్యాచరణపై గురువారం నందినగర్‌లోని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాసంలో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాజీ మంత్రి కేటీఆర్‌తో పాటు కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు నాగరాజు, పీవై రమేష్ మృతికి గాఢ సంతాపం వ్యక్తం చేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ...బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేల కోట్ల రూపాయలతో శేరిలింగంపల్లిని అభివృద్ధి చేశాం. నేడు ప్రజలు ఆ అభివృద్ధిని గుర్తు చేసి పెట్టు కుంటున్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి సమస్యలు అడిగి పరిష్కారానికి ముందుండాలన్నారు. పార్టీ ఎప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో ప్రజలు నిత్యావసర మౌలిక సదుపాయాల విషయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని...రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్యలు అధికంగా ఉంటున్నాయని విమర్శించారు. తిరిగి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి మళ్లీ అభివృద్ధి పరంపర కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలో నియోజకవర్గ స్థాయిలో పెద్ద స్థాయి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మాధవరం రోజాదేవి, రంగారావు, వీణవరం సింధు ఆదర్శరెడ్డి, మాజీ కార్పొరేటర్లు సాయిబాబా, రంగారావు, బీఆర్ఎస్ సీనియర్ నేతలు రవి యాదవ్, హరీష్‌రావు, బద్రయ్య, మల్లారెడ్డి, సతీష్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, బాబూమియా, శ్రీకాంత్ ముదిరాజ్, పురుషోత్తం యాదవ్, రోజా రామకృష్ణ, కిరణ్ యాదవ్, శ్రీనివాస్, శ్రీకాంత్, వెంకటేష్ యాదవ్, సుబ్బరాజు, సంజీవ్‌రెడ్డి, అల్లావుద్దీన్, పటేల్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ అప్పిలేట్ ట్రిబ్యునల్ జ్యుడీషియల్ సభ్యుడిగా

# వేమిరెడ్డి భాస్కర్ రెడ్డిని నియమించిన భారత ప్రభుత్వం

**విజయవాడ. ఆగస్టు 07, (నవభూమి ప్రతినిధి)-** కేంద్ర ప్రభుత్వం సీనియర్ న్యాయవాది వేమిరెడ్డి భాస్కర్ రెడ్డిని గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్ (. జి ఎస్ టి ఎ టి) జ్యుడీషియల్ సభ్యుడిగా నియమించింది. ఈ నియామకం, జీఎస్టీ అప్పిలేట్ ట్రిబ్యునల్‌ను దేశవ్యాప్తంగా పూర్తిగా అందుబాటులోకి తీసుకురావాలన్న ప్రభుత్వ సంకల్పంలో ఒక భాగం. మొత్తం 53 మంది జ్యుడీషియల్ సభ్యులకు ఈ నియామకాలలో ఆమోదం లభించింది. ఇది జీఎస్టీ విధానంలో వివాదాల పరిష్కారానికి ఒక ముఖ్యమైన ముందడుగు. వేమిరెడ్డి భాస్కర్ రెడ్డి సీనియర్ న్యాయవాదిగా సేవలందిస్తున్నారు. ఆయన స్వస్థలం లివిజయవాడ. 1987లో న్యాయవాదిగా నమోదు చేసుకుని, అప్పటి నుండి ప్రాక్టీస్ చేస్తున్నారు. పన్నుల చట్టాలలో ఆయనకు మంచి ప్రావీణ్యం ఉంది. ఇదే అనుభవంతో 1993లో పన్నుల విభాగంలో ప్రత్యేక అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్‌గా నియమితులై, జూన్ 1994 వరకు ఆ పదవిలో కొనసాగారు. తెలంగాణ హైకోర్టు 2022లో ఆయనను సీనియర్ న్యాయవాదిగా గుర్తించింది. అప్పటి నుంచి ఆయన రెండు తెలుగు రాష్ట్రాలలోనూ మంచి ప్రాక్టీస్‌ను కొనసాగిస్తున్నారు.బలమైన, సమర్థవంతమైన జీఎస్టీ అప్పిలేట్ వ్యవస్థను



ఏర్పాటు చేయడం ద్వారా వివాదాల పరిష్కారానికి పట్టే సమయం తగ్గడంతో పాటు, పరోక్ష పన్నుల వ్యవస్థపై నమ్మకం కూడా పెరుగుతుంది. ఒక ప్రత్యేకమైన ట్రిబ్యునల్ ఏర్పాటు చేయడం ద్వారా, జీఎస్టీకి సంబంధించిన వివాదాలను మరింత వేగంగా, నైపుణ్యంతో, తక్కువ భారం కలిగించే విధంగా పరిష్కరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది త్వరగా కేసుల పరిష్కారానికి, ఉన్నత న్యాయస్థానాలలో కేసుల సంఖ్య తగ్గడానికి, ఒక స్థిరమైన పన్నుల వాతావరణానికి దారితీస్తుంది. వివాదాలు సకాలంలో, నిష్పక్షపాతంగా పరిష్కరించబడతాయని వ్యాపారులకు నమ్మకం కలిగినప్పుడు, వారు మరింత ఆత్మవిశ్వాసంతో పనిచేయగలుగుతారు. ఇది మొత్తం పన్నుల వ్యవస్థపై నమ్మకాన్ని పెంపొందిస్తుంది

# కామ్రేడ్ అయోధ్య మరణం సీపీఐ పార్టీకి తీరనిలోటు

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్, బోస్

**ఉప్పల్ -నవభూమి:** కామ్రేడ్ అయోధ్య మరణం సీపీఐ పార్టీకి తీరని లోటని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్. బోస్ అన్నారు. మొన్న సూర్యాపేట జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అయోధ్య మరణం సందర్భంగా సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ అయోధ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించటం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు విఎస్. బోస్ మాట్లాడుతూ కామ్రేడ్ అయోధ్య ప్రజా సమస్యల పరిష్కారం కోసం నాలుగున్నర దశాబ్దాలుగా అనేక పోరాటాలు చేసి హక్కుల సాధించిన నాయకుడు అని, ఆయన సేవలను కొనియాడారు. బుధవారం సూర్యాపేట నుంచి హైదరాబాద్ మార్గమధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించటం అత్యంత బాధాకరం, ఇది కమ్యూనిస్టు పార్టీకి, ప్రజలకు, కార్మిక ఉద్యమానికి తీరని లోటు అని తెలిపారు. వారికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబానికి సానుభూతిని తెలపడం జరిగిందన్నారు. మణుగూరు ప్రాంతంలో ఆదివాసుల హక్కుల కోసం, పోడు భూముల పట్టాల కోసం సాగిన



పోరాటంలో అత్యంత క్రియాశీలకమైన పాత్ర పోషించిన కామ్రేడ్ అయోధ్య మరణం విషాదమన్నారు. జెడ్పీటిసిగా గెలిచి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ గా ప్రజలకు విస్తృతమైన సేవలను అందించడం జరిగిందన్నారు. జిల్లా పరిషత్ సభ్యునిగా డిఆర్సి సమావేశంలో సమస్యలను లేవనెత్తి వాటి పరిష్కారం కోసం కృషి చేశాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జీ. దామోదర్ రెడ్డి,ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్, సీపీఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు నారా నర్సింహా నేతలు సాయి,ప్రతాప్, అక్షర్,విజయ్,రాము, సుదర్శన్ పాల్గొన్నారు

# పోచమ్మ ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వివేక్





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 7(నవభూమి ప్రతినిధి)** పోచమ్మ తల్లి దీవెనలతో దేవాలయ నిర్మాణ పనుల సాగాలి : పోచమ్మ దేవాలయం పునః నిర్మాణ పనుల శంకుస్థాపనలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ జగద్గిరిగుట్ట డివిజన్ బీరప్ప నగర్ లోని పోచమ్మ దేవాలయం పునః నిర్మాణ పనులల్లో భాగంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై దేవాలయ పునః నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పోచమ్మ అమ్మవారి దయతో దేవాలయ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి కావాలని ఆకాంక్షించారు. అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లేనని, అన్న దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, బీరప్ప నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డి, ఉపాధ్యక్షులు శేఖర్, సత్యనారాయణ యాదవ్, కోశాధికారి సుధాకర్, శ్రావణ్ కుమార్, కార్యనిర్వాహ కార్యదర్శిలు అనంతరెడ్డి, రామచంద్రయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఉపేందర్ రెడ్డి, గోపాల్ రావు, సంపత్, వెంకట్ రెడ్డి, వెంకటెష్, హరినాథ్ రావు, సుధాకర్, బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆజమ్, మల్లేష్ గౌడ్, పాపిరెడ్డి, బండ మహేందర్, మెట్ల శ్రీను, చారి, విఠల్, నర్సింహా రెడ్డి, బ్రహ్మానంద చారి, సాజిద్,విఘ్నేష్,మహిళానాయకురాలు ఇందిరా గౌడ్, మంగమ్మ పాల్గొన్నారు

# ఘనంగా ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవం



**కుత్బుల్లాపూర్- ఆగష్టు 7:(నవభూమి ప్రతినిధి)** మండల కేంద్రం లో రాసమల్ల యాదగిరి మాదిగ ఆధ్వర్యంలో ఆరోగ్య శ్రీ సాధన దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిగా మేడ్చల్ జిల్లా ఇంచార్జ్ సూరిపాక వాసుదేవరావు మాదిగ పాల్గొని మాట్లాడుతూ గుండె జబ్బులు ఉన్న చిన్నపిల్లలకు ఉచితంగా ఆపరేషన్ చేయాలని పోరాటం ఫలితం వల్లే ఆరోగ్యశ్రీ పథకం అందరికీ ఉచితంగా ఆపరేషన్ చేయాలని ఆరోగ్యశ్రీ పథకం వచ్చిందంటే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నగారి ఉద్యమం పోరాటం ఫలితం వలనే సాధించడం జరిగినది. ఆరోగ్యశ్రీ పథకం వల్లనే ఈరోజు ప్రతి ఒక్క పేద కుటుంబం లో ఎంత పెద్ద జబ్బు చేసిన కార్పొరేట్ హాస్పిటల్లో చికిత్స చేయించుకునే స్థాయికి ఏదిగారు అంటే పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారి పోరాట ఫలమే అని తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిలువేరు శ్రీనివాస్ మాదిగ బీసీ రజక సంఘం నాయకులు మురళి దోర్నాల వెంకటేష్ పద్మశాలి మహేష్ నర్సింగరావు సరూప నాగమణి శివ శంకర్ బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వాసవీ నిర్మాణ సంస్థపై హైడ్రా ఉక్కుపాదం

- వరద కాలువ ఆక్రమణ...పోలీసు కేసు నమోదు
- అధికారుల నిర్లక్ష్యంపై విచారణ ప్రారంభం
- అవసరమైతే నిర్మాణాలనే కూల్చుతాం అని హెచ్చరిక






**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్ట్ 7:** నగరంలోని ప్రముఖ నిర్మాణ సంస్థ వాసవీ, వరద కాలువను అక్రమంగా ఆక్రమించి భారీ స్థాయిలో నిర్మాణాలు చేపట్టిందని నిర్ధారణ అయ్యింది. స్థానికుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు సంస్థ అక్రమాలను బహిర్గతం చేస్తూ కఠిన చర్యలు చేపట్టారు. కాగా, ఇది నెలల తరబడి కొనసాగుతున్నా సంబంధిత విభాగాధిపతులు, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ స్థాయికి చేరుకుందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**వరద కాలువపై మట్టి పోసి నిర్మాణాలు:**
ఖైతలాపూర్, భారత్‌నగర్ మార్గంలో మైసమ్మ చెరువు, కాముని చెరువు, ముల్లకత్వ చెరువులను కలుపుతూ ఉన్న ప్రధాన వరద కాలువలో వాసవీ నిర్మాణ సంస్థ భారీగా మట్టి వేసి, నిర్మాణ కార్యకలాపాలు ప్రారంభించింది. ఈ కాలువ 17 మీటర్ల వెడల్పుతో ఉండాల్సి ఉండగా, ఇరువైపులా 9 మీటర్ల బఫర్ జోన్‌ను కూడా ఉల్లంఘించి బహిరంగంగా నిర్మాణాలు చేపట్టారు. విషయం హైడ్రా అధికారుల దృష్టికి వెళ్లగానే కమిషనర్ రంగనాథ్ స్వయంగా క్షేత్ర స్థాయిలో పర్యటించారు. కాలువలో మట్టిపోసి రహదారి లాగా మార్చిన దృశ్యాలు అధికారులను ఆశ్చర్యపరిచాయి. వెంటనే జెసిబిలు, టిప్పర్లను రంగంలోకి దింపి, మట్టిని తొలగించి.. అదే సంస్థ స్థలంలో వేసారు.

**సంస్థపై కేసు నమోదు:**
వాసవీ సంస్థ ఖైతలాపూర్‌లో వాసవీ సరోవర్ పేరిట నిర్మాణాలు చేపడుతున్న సమయంలోనే, వరద కాలువపై ఉన్న నిబంధనలను పాటించాలంటూ అధికారుల సూచనలు ఉన్నప్పటికీ, సంస్థ స్పష్టం చేసిన సూచనలను పట్టించుకోలేదు. దీంతో ఇరిగేషన్ శాఖ అధికారులు కూకట్ పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేశారు. వాసవీ సంస్థ ఈ నిర్మాణాలు చేపట్టినంత కాలం జీహెచ్ఎంసీ, రెవెన్యూ, ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ శాఖలకు సంబంధించి అనేక మంది అధికారులకు సమాచారం ఉన్నప్పటికీ ఎవరు స్పందించకపోవడమే ఈ ఆక్రమణకు కారణమైంది. నిర్మాణ అనుమతులపై సరైన పరిశీలన జరగలేదు. బఫర్ జోన్ ఉల్లంఘనను పట్టించుకోలేదు. వరద కాలువపై మట్టి వేసినా, డ్రోన్లు లేదా ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్లలో పట్టించుకోలేదు. స్థానికుల పునరావాస అంశాలను పట్టించుకోకుండానే నిర్మాణాలకు దారి తీసారు. ఈ నేపథ్యంలో హైడ్రా కమీషనర్ రంగనాథ్ ఆదేశాలతో సంబంధిత అధికారులపై నిఘా బృందం ఏర్పాటు చేసి విచారణ ప్రారంభమైంది. ఎవరి అనుమతితో ఎలా జరిగిందన్న విషయంపై పూర్తిస్థాయి నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు

**ప్రజల ఆవేదన... కాలువ మూతబడితే ఏం జరుగుతుంది ?**
ఒక్క భారీ వర్షం పడితే చాలు.. మైసమ్మ చెరువు నుంచి వచ్చే వరద నీరు కిందికి చేరదన్నారు. మా ఇండ్లలోకి నీరు ప్రవేశిస్తుందని, నీటి ప్రవాహాన్ని అడ్డుకుని మట్టితో నింపేస్తే, మేమెక్కడికి పోవాలి? అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే పలు కాలనీలు, కాముని నగర్, సాయి దుర్గ, ఎంక్లేవ్, భరత్ నగర్ ప్రాంతాల్లో గత వర్షాల్లో నీట మునిగిన సందర్భాలు ఉండటంతో, మళ్లీ అలాంటి పరిణామాలు జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కాగా నిబంధనలు పాటించకపోతే నిర్మాణాలు కూల్చివేస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. వాసవీ సంస్థ నిబంధనలకు పూర్తిగా విరుద్ధంగా వ్యవహరించిందన్నారు. వరద కాలువలు ప్రకృతి మార్గాలని, వాటిని ఆక్రమిస్తే, నగరమంతా నీట మునిగే ప్రమాదం ఉంటుందన్నారు. అందుకే తక్షణమే చర్యలు చేపట్టామని తెలియజేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే నిర్మాణాలనే కూల్చుతాం అని స్పష్టం చేశారు.

# క్యూబా దేశానికి సంఘీభావ నిధి వసూళ్లు





**మేడ్చల్- ఆగష్టు 7:(నవభూమి ప్రతినిధి)** సీఐటీయూ అఖిలభారత కమిటీ పిలుపుమేరకు సిఐటియు మేడ్చల్ మండల్ కమిటీ ఆధ్వర్యంలో మెడిసిటీ సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో డాక్టర్స్, కార్మికుల వద్ద నుండి క్యూబా సంఘీభావనిధిని వసూళ్లు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మేడ్చల్ మండల నాయకులు నరేష్ మాట్లాడుతూ క్యూబా దేశాన్ని అమెరికా అనేక రకాలుగా అణచివేయాలని ప్రయత్నం చేస్తుందని, ఆ ప్రయత్నాలను తిప్పి కొట్టడం కోసం క్యూబాకు అందరూ మద్దతు తెలపాలని కోరారు, కరోనా కాలంలో క్యూబా తన డాక్టర్లను ప్రపంచంలోని ఇతర దేశాలకు పంపించి వైద్య సేవలు అందడం అనేటువంటిది మనందరం కళ్ళముందే చూసినటువంటి పరిస్థితి అని క్యూబా అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన దేశం అని ప్రపంచంలో మొదటిసారి సోషలిస్టు దేశంగా ప్రకటించుకున్న టువంటి మొట్టమొదటి దేశం క్యూబా దేశమని పేర్కొన్నారు. అలాంటి క్యూబా దేశాన్ని నాశనం చేయడం కోసం అమెరికా పావులు కదపడం అనేది దారుణమని అన్నారు. అమెరికాకు క్యూబా ఎంత దూరంలో ఉందో క్యూబాకు కూడా అమెరికా అంతే దూరంలో ఉందనే విషయాన్ని ట్రంప్ గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. క్యూబా దేశాన్ని కాపాడుకోవడం కోసం ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో ఉన్న కార్మిక వర్గం తోడుగా ఉంటుందని ఆ దేశాన్ని రక్షించుకొని ప్రపంచానికి ఒక దిక్సూచిని సూచించగల శక్తి కార్మిక వర్గానికి ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మెడిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి దేవేందర్ నాయకులు బి.నర్సింగ్ రావు, నర్సింహా, వెంకటేష్, రమేష్, కృష్ణ, సుధాకర్, కార్మికులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ చేతుల మీదుగా ప్రారంభించిన సునీతా స్వగృహ ఫుడ్స్



**కుత్బుల్లాపూర్- ఆగష్టు 7:(నవభూమి ప్రతినిధి)** సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీ ఓం జెండా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన "సునీతా స్వగృహ ఫుడ్స్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగాహాజరైప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, నాయకులు శివాజీ, పెద్ద వెంకటస్వామి, ప్రభాకర్, గుబ్బల లక్ష్మీనారాయణ, తారా సింగ్, వేణు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కట్ట మైసమ్మ తల్లి బోనాలు నాగ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న దుండిగల్ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 7:(నవభూమి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ భౌరంపేట్ లోని శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ తల్లి నాగ ప్రతిష్ట మరియు బోనాల కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆలయ ప్రతిష్ట మహోత్సవ మరియు శ్రావణమాస బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు వెంబడి బుచ్చిరెడ్డి, కృష్ణారెడ్డి, పాక్స్ డైరెక్టర్లు అర్కల జీతయ్య సర్గారి బీమ్, సత్తిరెడ్డి, వెంకటేష్ యాదవ్, మహిపాల్ రెడ్డి, మోహన్ నాయక్, సీనియర్ నాయకులు ఆకుల బాబు, సాయి ముదిరాజ్, బాలకృష్ణ, అంతమొల్ల కిట్టు, గడిలా బాబు, గడీలా రవి, శ్రీకాంత్, తలారి సాయి, రవి రాజ్, మరియు స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు

## అల్వాల్, వెయ్యి పడకల ఆసుపత్రి నిర్మాణం పనులను పరిశీలించిన

# జిల్లా కలెక్టర్ మాన్ చౌదరి

**మేడ్చల్-నవభూమిబ్యూరో:** జిల్లాలో జరగబోయే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని .పురస్కరించుకొని ఈ రోజు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి రాధిక గుప్తా . అధ్యక్షతన, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, అంతాపల్లి కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా టాస్క్‌ఫోర్స్ డిటిఎఫ్ సమావేశం నిర్వహించబడింది.సభ ప్రారంభంలో జిల్లా వైద్య .ఆరోగ్యశాఖ అధికారి డా. సి ఉమా గౌరి నులిపురుగుల నివారణ కార్యక్రమ ప్రాధాన్యతను వివరిస్తూ మాట్లాడుతూ – పిల్లల్లో సాధారణంగా కనిపించే పేగు పురుగులు వల్ల కలిగే ఆరోగ్య సమస్యల నివారణకు ఈ కార్యక్రమం ముఖ్యమని తెలియజేశారు. అల్బెండాజోల్ మాత్రల ద్వారా పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఈ కార్యక్రమం 11 ఆగస్టు 2025న జరగనుంది, అలాగే లబ్ది పొందని వాళ్ళ ఉద్దేశంతో 18 ఆగస్టు 2025న మాప్-అప్ డేగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీమతి రాధిక గుప్తా మాట్లాడుతూ %-% మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని అన్ని పాఠశాలలు అంగన్‌వాడీల్లో చదువుతున్న పిల్లలు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందేలా ఆరోగ్య, పాఠశాల విద్య, మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో ముందుకు రావాలన్నారు. ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలతో పాటు అంగన్‌వాడీల నుండి లక్షల మంది పిల్లలకి అల్బెండాజోల్ మాత్రలు అందేలా ఏర్పాట్లు చేయాలని, మాప్-అప్ డే ద్వారా మిగిలిన వారిని చేరవేయాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఆరోగ్య, విద్య, మహిళా, శిశు సంక్షేమ శాఖల మధ్య కార్యాచరణాత్మక సమన్వయం, చొరవతో సహకారం అవసరమని టాస్క్‌ఫోర్స్ స్పష్టం చేసింది. జిల్లాలోని ప్రతి పిల్లవాడిని చేరుకోవడం ద్వారా గరిష్ట కవరేజీ సాధించాలనే లక్ష్యాన్ని ముందుంచారు.అంతేకాక, నులిపురుగుల వ్యాప్తి నివారణలో భాగంగా జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో నిఘాను బలోపేతం చేయడం, సమాచారం, విద్య, కమ్యూనికేషన్ ఐఇసి చర్యలు, ప్రజల్లో అవగాహన పెంపుదల, పబ్లిక్ లొకేషన్లలో స్క్రీనింగ్ నిర్వహణ, ప్రభుత్వ, ప్రైవేట్ సెక్టార్ల నుండికు యాక్టివ్ రిపోర్టింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి డా. సి ఉమా గౌరి సూచించారుమేము జూన్ 2025 తో ముగిసిన త్రైమాసికానిక సమావేశాన్ని మేడ్చల్ కెనరా బ్యాంక్ బ్రాంచ్ ఇన్‌చార్జ్ ఎంవెంకటేశ్వరరావు సహకారంతో మేడ్చల్ మండల మహిళా సమాఖ్య నందు మేడ్చల్ మునిసిపాలిటీ, కొంపల్లి దుండిగల్, గుండ్లపోచంపల్లి మునిసిపాలిటీలకు నిర్వహించాము.నాబార్డ్ డిడిఎం అఖిల్ పున్న , మేడమ్ మాధురి గా ఆనంద్ మేడ్చల్ వెటర్నరీ డాక్టర్ కురుమూర్తి , మేడ్చల్ ఇత ఆ మునిసిపాలిటీల బ్యాంక్ శాఖలు పాల్గొన్నారు.ఎసిపి లక్ష్య సాధన మరియు ఇతర అన్ని అజెండా అంశాలను సమీక్షించారు. నామినేషన్ మరియు తో పాటు సంతృప్త శిబిరాల ప్రాముఖ్యతను కూడా నొక్కిచెప్పారు.మునిసిపల్ ల మద్దతుతో లింకేజీలను సమీక్షించారుమేడ్చల్ మల్కాజిగిరి అల్వాల్ లోని వేయి పడకల టీమ్స్ ఆసుపత్రి నిర్మాణం పనులను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్.మన్ చౌదరి పరిశీలించారు.గురువారం అల్వాల్ లోని టీమ్స్ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి ఎప్పటి వరకు నిర్మాణం పూర్తవుతుందని ఇంకా ఎంత పని పెండింగ్లో ఉందని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

నర్సింగ్ కాలేజ్ ఎక్కడ నిర్మిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.పరిపాలన పరమైన అనుమతులు కొరకు సంబంధిత కార్యదర్శిలతో మాట్లాడుతానని కలెక్టర్ తెలిపారు..ఆసుపత్రి భవన నిర్మాణం మొత్తము 7 అంతస్తులలో నిర్మాణం జరుగుతుందని డిసెంబర్ 2025 వరకు పూర్తవుతుందని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్కు వివరించారు అదేవిధంగా ఆసుపత్రి నిర్వహణకు అవసరమైన భారీ వైద్య పరికరాలు అమర్చేందుకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అల్వాల్ ఎమ్మార్వో రాములు తదితరులు పాల్గొన్నారు

## హిందువుల చైతన్యంతోనే హక్కులు సాధ్యం..సనాతన ధర్మం వర్ధిల్లాలి



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 7:(నవభూమి ప్రతినిధి)** భారతీయ జనతా పార్టీ హిందూ సంఘాల సుదీర్ఘ పోరాట ఫలితంగా గతంలో హిందువులకు కేటాయించిన 3.20 గుంట లలో ప్రస్తుతం 1.20 గుంటల ప్రభుత్వ భూమిని గ్రేవి యార్డ్ సనాతన ధర్మ పరిరక్షణకు ప్రొసీడింగ్స్ కు కలెక్టర్ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు ఉత్తర్వులు ఇవ్వటం హిందువులుగా స్వాగతిస్తూనే 2017లో బాచుపల్లి మండలం గా ఏర్పడినప్పటి నుండి 10 ఎకరాల ప్రభుత్వ భూమిని మూడు ప్రధాన గ్రామాలకు కేటాయించడం ఓటు బ్యాంక్ రాజకీయాలకు ఊతం ఇచ్చేలా వాటిని విభజించు పాలించు అనే చందంగా రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి 2023 లో మూడు మతాలకు అంటే 3.20 గుంటల భూమిని ముస్లిం సామాజిక వర్గానికి, హిందువులకు 3.20 గుంటలు మరియు క్రిస్టియన్స్ కొరకు 3 ఎకరాల భూమిని కేటాయించాలని జీవోను మార్చడం జరిగింది. కానీ ఒక వర్గానికి కొంత భూమిని ప్రొసీడింగ్స్ కు ఆదేశించినప్పటికిని హిందువులకు మరియు క్రిస్టియన్లకు దక్కాల్సిన వాటా భూమిని కేటాయించడంలో నిర్లక్ష్యం జరుగుతూనే ఉంది. భారతీయ జనతా పార్టీ మరియు హిందూ సనాతన ధర్మ కల్చరల్ అసోసియేషన్ హిందూ సంఘాల కృషి ఫలితంగా స్థానిక అధ్యక్షులు నిజాంపేట బిక్షపతి యాదవ్, ప్రగతి నగర్ నరేంద్ర చౌదరి, బాచుపల్లి ప్రసాద్ రాజు వీరు హిందూ సంఘాలతో కలిసి 3.20 ఎకరాల ప్రభుత్వ భూమి హిందువులకు కేటాయించాలని అదే తరుణంలో ఇతర మతస్థులకు కూడా న్యాయం చేయాలని చేసిన పోరాట ఫలితంగా 1.20 గుంటల స్థలాన్ని హిందువులకు కేటాయించడానికి ప్రొసీడింగ్స్ కు జిల్లా కలెక్టర్ ఆదేశించటం స్వాగతిస్తూనే త్వరలోనే హిందువులకు దక్కాల్సిన మరో రెండు ఎకరాల స్థలాన్ని కూడా సాధిస్తామని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని హిందూ జనాభా కనుగుణంగా మిగతా రెండు ఎకరాలతో పాటు హిందూ జనాభా ప్రతిపాదికన ఎక్కువ స్థలాన్ని సాధించుకోవడానికి పార్టీలకతీతంగా హిందువులందరూ ఐక్యంగా పోరాడుతామని ఏదైనా చైతన్యంతో హిందువులందరూ ఏకతాటిపై వచ్చి హక్కుల కోసం పోరాడితే హిందూ హక్కుల సాధన సాధ్యమని వీరు తెలియజేశారు.

భారతీయ జనతా పార్టీగా మేము ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి వారికి కూడా స్థలాన్ని కేటాయించాలని కోరుకుంటున్నాము అని తెలియజేస్తూ దీనికి సహకరించిన కలెక్టర్‌కి,బాచుపల్లి ఎమ్మార్వో కి ,నిజాంపేట మున్సిపల్ కమిషనర్ కు ఈ సందర్భంగా హిందువుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**గుండాల ఆగస్టు 7 నవభూమి:** ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆగస్టు 1 నుండి 9వ తేదీ వరకు జిల్లాల్లో, మండల కేంద్రాల్లో గ్రామ గ్రామాన ఆదివాసి మీటింగులు నిర్వహించాలని (ఎ ఐ టి ఎఫ్) పిలుపునిచ్చింది. గురువారం గుండాల మండలం రేగులగూడెం గ్రామంలో పూనెం శ్రీను అధ్యక్షత వహించగా (ఎ ఐ టి ఎఫ్) జిల్లా నాయకులు ఇర్ప రాజేష్ దొర మాట్లాడుతూ ఆదివాసి గుడాలలో ఉచితంగా విద్య, వైద్యం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలనీ, పెసా చట్టన్నీ పకడ్బందీగా అమలు చేయాలని, 1/70 అటవీ హక్కుల చట్టం2006 లను పకడ్బందీగా ఆమలు చేయాలనీ వారు అన్నారు. ఎ ఐ టి ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు రేగులగూడెం గ్రామంలో మూలవాసులైన ఆదివాసీలతో మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి పిలుపునిచ్చింది పేరుకే కానీ ఆదివాసులను అభివృద్ధి చేయడం లో ఐక్యరాజ్య సమితి విఫలమైందని అన్నారు. పేరుకు మాత్రమే ఆదివాసులకు అన్ని రకాలుగా అండగా ఉంటామని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



పలుకుతున్న ఈ పాలకవర్గాలు ఆదివాసీల హక్కులకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని అన్నారు. ఈ దేశానికి మూలవాసులైన ఆదివాసుల సాంప్రదాయాలు సంస్కృతులు వేరుగా ఉంటాయి. ఏళ్ల సంవత్సరాలుగా అడవుల్లో భయంకరమైన కర మృగాల మధ్యన జీవనం కొనసాగిస్తూ కొండలు కోనలో పోడు వ్యవసాయం చేసుకుంటూ అడవి బిడ్డలుగా జీవిస్తున్న ఆదివాసులకు అడవుల నుండి వెల్లగొట్టే కుట్రలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయి ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతాల్లో 46 రకాలుగా ఖనిజ సంపదలు ఉన్నాయి.

# మేడ్చల్ జిల్లాలో కుండపోత వర్షం

## భారీ వర్షంతో ట్రాఫిక్ జామ్

## చెరువుల్లా తలపించిన రోడ్లు

## ఇళ్లల్లోకి చేరిన వర్షం నీరు





**మేడ్చల్ -ఆగష్టు 7(నవభూమి ప్రతినిధి)** ఈ రోజు సాయంత్రం కురిసిన కుండా పోత వర్షానికి మేడ్చల్ జిల్లాలో ఆయా ప్రాంతాలు జలమయ్యాయి. మేడ్చల్, శామీర్ పేట్,కీసర ఉప్పు ల్, ఘట్కేసర్, నాచారం బోడుప్పల్, తార్నాక, సికింద్రాబాద్, ఎల్బిబి నగర్,కుకట్పల్లి, బాలానగర్, కుత్బుల్లాపూర్, షాపూర్ నగర్, జగద్గిరిగుట్ట, సూరారం, కొంపల్లి,దూలపల్లి గండి మైసమ్మ, దుండిగల్, భౌరంపేట్, మల్లంపేట్, బాచ్ పల్లి, సాయినగర్ నిజాంపేట్, ప్రగతినగర్ తో పాటు, ఆయా ప్రాంతాల్లో భారీ వర్షం తో రోడ్డు లు జలమ్యా యి.లోతట్టు ప్రాంతంలో ఇళ్లలోకి వర్షం చెరడంతో లోతట్టు ప్రాంతాల ప్రజల భయపడి పోతున్నారు.ట్రాఫిక్ జూమ్, వాహనదారులు ఇబ్బందులు పడ్డారు

# తెలంగాణ స్టడీ ఫోరం ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య తెలంగాణ కావాలి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగష్టు 7 :** జయశంకర్ సార్ జయంతి సభలో స్పష్టమైన పిలుపు తెలంగాణ స్టడీ ఫోరం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జన్మదిన స్మారకోన్యాసం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ పాత్రికేయులు పాశం యాదగిరి, జయశంకర్‌తో కలిసి పనిచేశామన్నారు.









# అమెరికా నిర్బంధానికి వ్యతిరేకంగా పోరాడుతున్న క్యూబా ప్రజలకు అండగా ఉందాం: క్యూబాకు సంఘీభావంగా విరాళాలు ఇవ్వండి

## ■ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్







**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 7:(నవభూమి ప్రతినిధి)-** అమెరికా నిర్బంధానికి వ్యతిరేకంగా పోరాడుతున్న క్యూబా ప్రజలకు అండగా ఉండాలని కార్మిక వర్గ అంతర్జాతీయ తను చాటి క్యూబాకు సంఘీభావంగా సిఐటియు జీడిమెట్ల క్లస్టర్ కమిటీ ఆధ్వర్యంలో సూరారం డివిజన్ షాపూర్ నగర్ మార్కెట్లో నిధి వసూలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ సిఐటియు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్ మాట్లాడుతూ అమెరికాకు 90 మైళ్ళ దూరంలో ఉన్న చిన్న ద్వీపం క్యూబా కోటి 15 లక్షల జనాభాతో 1959లో సోషలిస్టు దేశంగా క్యూబాను ప్రకటించుకుంది గత 60 ఏళ్లుగా అమెరికా దాస్టికాన్ని ఎదిరించి నిలబడుతున్నది విప్లవం విజయవంతమైన తెల్లారి నుండే క్యూబా పై అమెరికా ఆంక్షలు విధించడం ద్వారా క్యూబా ప్రజల స్ఫూర్తిని దెబ్బతీయాలని అమెరికన్ పాలకులు ప్రయత్నం చేస్తుంటే 60 ఏళ్లుగా అమెరికన్ సామ్రాజ్యవాద ఆంక్షలుకు వ్యతిరేకంగా క్యూబా ప్రజలు పోరాడుతూనే తమ దేశాన్ని ముందుకు తీసుకుపోతున్నారు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న క్యూబా ప్రజలకు సిఐటియు ఆవిర్భావం నుండి ధన వస్తు రూపాల్లో అనేకమార్లు క్యూబా ప్రజలకు అందించడం జరిగిందని మనదేశంలోని నేషనల్ కమిటీ ఫర్ సాలిడారిటీ విత్ క్యూబా కమిటీలో సిఐటియు కూడా భాగస్వామిగా ఉండి కార్మిక సంస్థగా అంతర్జాతీయతతో పని చేస్తూ ప్రపంచ కార్మిక వర్గానికి అండగా నిలబడుతుందని దాంట్లో భాగంగానే సిఐటియు అనుబంధంగా ఉన్న అన్ని సంఘాలు కమిటీలు నాయకులు ఆగస్టు 2 నుండి 10 వరకు కార్మిక వర్గం నుండి క్యూబా సంఘీభావ నిధిని వసూలు చేసి సోషలిస్ట్ క్యూబాకు అందించి అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న క్యూబాకు అండగా ఉండాలని కార్మిక వర్గం ఎప్పుడు అంతర్జాతీయ తత్వంతో ఉంటుందని మన రాష్ట్రంలో అన్ని రంగాల కార్మికులు క్యూబా పై అమెరికా సామ్రాజ్యవాదం విధిస్తున్న ఆంక్షలకు వ్యతిరేకంగా గొంతు ఎత్తడమే కాకుండా ప్రతిరంగంలోని ప్రతి కార్మికుడు కూడా క్యూబాకు ఆర్థికంగా సంఘీభావ నిధిని అందించడం మన కర్తవ్యం గా భావించాలని మన రాష్ట్రంలో వసూలు చేసిన నిధిని క్యూబా ప్రజలకు అవసరమైన విద్యుత్ జనరేటర్స్ నిత్యవసర సరుకులు మందులు వంటివి క్యూబాకు అందించాలని భారతదేశ ప్రభుత్వ రంగ పరిశ్రమల నాశనం వెనుక అమెరికా హస్తం ఉందని మన కార్మిక చట్టాలన్నీ రద్దుకు అమెరికా ఒత్తిడిలే కీలకం అమెరికా వల్లే భారతీయ పరిశ్రమలెన్నో విలవిల్లాడి మూతపడుతున్నాయి అందుకని రాష్ట్రంలోని ప్రతి కార్మికుడు సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో భాగం కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జీడిమెట్ల క్లస్టర్ అధ్యక్ష కార్యదర్శులు పసుల అంజయ్య, రమేష్ సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్, కృష్ణ, ఖలీల్ పాల్గొన్నారు

# పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యానికి ప్రాధాన్యత

## ■ జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడేతో కలిసి పారిశుద్ధ్య సిబ్బందికి పీపీఈ కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గాంధీ





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగష్టు 7:** శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, కొండాపూర్, భారతి నగర్ డివిజన్ల పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య సిబ్బందికి శేరిలింగంపల్లి జోన్ కార్యాలయంలో జోనల్ కమీషనర్ హేమంత్ భోర?డే, డిప్యూటీ కమీషనర్ డి.శశిరేఖ, గచ్చిబౌలి కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి, ఎఎంఒహెచ్ శ్రీకాంత్ రెడ్డిలతో కలిసి పిపిఈ కిట్లను పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బంది మన పరిసర ప్రాంతాలను, కాలనీలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతూ ఎనలేని సేవలు అందిస్తున్నారని అభినందించారు. పారిశుద్ధ్య కార్మికుల జీతాలు పెంచడమే కాకుండా వారి ఆరోగ్యం,రక్షణ కోసం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహృదయంతో ఆరోగ్య పరిరక్షణకు పిపిఈ కిట్లను ఇస్తున్నారని కొనియాడారు. ఈ పీపీఈ కిట్ల బ్యాగులలో రెయిన్ కోట్, టోపి, మాస్కులు, శానిటైజర్లు, కొబ్బరి నూనె, సబ్బులు, షూస్, హాండ్ గ్లౌస్ వంటి 11 రకాల వస్తువులు ఉంటాయని తెలిపారు. విధుల్లో ఉన్నప్పుడు జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య సిబ్బంది తప్పనిసరిగా రక్షణ కిట్లు ధరించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రజలు పరిశు భ్రమైన వాతావరణంలో ఆరోగ్యవంతమైన జీవితం గడిపేందుకు నిరంతరం పనిచేస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది సేవలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే గాంధీ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో హై అలర్ట్.. ఎమర్జెన్సీ నెంబర్లు ఇవే..

**హైదరాబాద్, ప్రతినిధి-నవభూమి, ఆగష్టు 7:** ఒక్కసారిగా కురిసిన భారీ వర్షంతో హైదరాబాద్ మహానగరం తడిసి ముద్దయింది. గురువారం సాయంత్రం నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న ఈ వర్షం కారణంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఎక్కడికక్కడ స్తంభించిపోయింది. అలాగే పలు ప్రాంతాలు నీట మునిగాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులకు ఫోన్ చేసి పరిస్థితిపై ఆరా తీసి.. వారికి కీలక ఆదేశాలు జారీ చేశారు. దీంతో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. భాగంగా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, వర్షం కారణంగా.. ఇళ్లలోకి నీళ్లు రావడం, ట్రాఫిక్ అంతరాయం, విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే కంట్రోల్ రూమ్‌లోని ఈ ఫోన్ నెంబర్ 040 2302813 / 7416687878 కి కాల్ చేయాలన్న ప్రజలకు జిల్లా కలెక్టర్ హరిచందన సూచించారు.